www.citytimesnews.com

# సిటీటైమ్స్

తెలుగు దినపత్రిక

Hyderabad | Adilabad | Rangareddy | Nalgonda | Medak | Mahaboobnagar | Karimnagar | Warangal | Khammam | Nizamabad

సంపుటి - 26 | సంచిక - 98 | హైదరాబాద్ | మంగళవారం | తేదీ:14.04.2026 | పేజీలు 10 | వెల రూ.3 | epaper.citytimesdaily.com

## బెంగాల్ చుట్టూ కంచె



2లో..

## దోస్త్ నోటిఫికేషన్ విడుదల

- మూడు దశల్లో రిజిస్ట్రేషన్లు
- మొదటి దశ రిజిస్ట్రేషన్లు 15 నుండి
- వెబ్ ఆప్షన్లు ఏప్రిల్ 30 నుండి
- సీట్ల కేటాయింపును మే 14న

2లో..

## జనాభా గణనతో పనిలేదు

- మహిళా రిజర్వేషన్లపై ప్రధాని ప్రకటన
- 2011 గణాంకాలతోనే అమలు!
- దేశ రాజకీయాల్లో మహిళలకు పెద్దపీట
- చట్టాన్ని అమలు చేసేందుకు చిత్తశుద్ధితో ఉన్నాం



**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

దేశ రాజకీయాల్లో మహిళలకు పెద్దపీట వేసే 'నారీ శక్తి వందన అధినియమ్' అమలు దిశగా అడుగులు వేగవంతమయ్యాయి. సోమవారం విజ్ఞాన్ భవన్‌లో జరిగిన 'నారీ శక్తి వందన అధినియమ్'లో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. ఈ చట్టాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలుపై ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో ప్రత్యేకంగా చర్చించనున్నట్లు ఆయన ప్రకటించారు.

2లో..

## నియోజకవర్గాల పునర్విభజనే అత్యంత ముఖ్యం

- మహిళా రిజర్వేషన్ల బిల్లు కంటే ప్రధానం
- కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా
- పునర్విభజన ప్రక్రియను రాజ్యాంగంపై దాడి
- అందరికీ ఉపయోగపడే అభ్యర్థనను ప్రధాని తిరస్కరించారు

2లో..



**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

మహిళా రిజర్వేషన్ల బిల్లు కంటే నియోజకవర్గాల పునర్విభజనే అత్యంత ముఖ్యమైన అంశమని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఆ పార్టీ పార్లమెంటరీ ఛైర్ పర్సన్ సోనియా గాంధీ అన్నారు. లోక్ సభలో సీట్లు పెంచేందుకు చేపట్టిన పునర్విభజన ప్రక్రియను రాజ్యాంగంపై చేస్తోన్న దాడిగా అభివర్ణించారు.

## అఖిలపక్ష భేటీలో చర్చించాలి

- ఆ తర్వాతే నిర్ణయం తీసుకోవాలి
- దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం చేయాలి
- మోదీని ఉద్దేశిస్తూ రేవంత్ పోస్టు

2లో..



**హైదరాబాద్, సిటీ టైమ్స్**

మహిళా బిల్లుకు ప్రతి ఒక్కరూ మద్దతిస్తారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. లోక్‌సభ సీట్ల పెంపు విషయంలోనే భిన్నాభిప్రాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీని ఉద్దేశిస్తూ సీఎం రేవంత్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

## చాలా ప్రమాదకర దిశలో డీలిమిటేషన్

- మహిళలకు రాజకీయ హక్కులు..
- మొట్టమొదట కల్పించిందే కాంగ్రెస్
- మొదట ఓటు హక్కు, తర్వాత రిజర్వేషన్లు
- 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ వద్దు
- 2026 జనాభా లెక్కల ప్రకారం చేయాలి
- ఆ లెక్క ప్రకారమే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి
- 33శాతం రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతిస్తాం
- ఈ రిజర్వేషన్లను ఆర్నెల్లలోనే అమలు చేయాలి
- చిన్న రాష్ట్రాలు, దక్షిణాదికి అన్యాయం చేయొద్దు
- దక్షిణాది రాష్ట్రాలు కు.నియంత్రణ అమలు చేశాయి
- ఉత్తరాదిలో అది సరిగ్గా అమలు కాలేదని విమర్శ



9లో..

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

మహిళలకు రాజకీయ హక్కులు మొట్టమొదట కల్పించిందే కాంగ్రెస్ పార్టీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదట ఓటు హక్కు, తర్వాత రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించిందని చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీలిమిటేషన్‌పై ముఖ్యమంత్రి మాట్లాడారు. 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని ఎన్డీయే చూస్తోందన్నారు. కానీ, 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నది కాంగ్రెస్ డిమాండ్ అని చెప్పారు. ఈ రెండింటినీ కలపడం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడంలో కుట్ర ఉందని ఆక్షేపించారు. 33శాతం మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతిస్తుందన్నారు. ఈ రిజర్వేషన్లను ఆర్నెల్లలోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

''డీలిమిటేషన్ ప్రక్రియ చాలా ప్రమాదకర దిశలో వెళ్తోంది. చిన్న రాష్ట్రాలు, దక్షిణాదికి అన్యాయం జరిగేలా మోదీ కుట్ర చేస్తున్నారు. కుటుంబ నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు సమర్థంగా అమలు చేశాయి. ఉత్తరాదిలో అది సరిగ్గా అమలు కాకపోవడం వల్లే జనాభా విపరీతంగా పెరిగింది. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు వద్దని దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా చెప్పాయి. దక్షిణాది రాష్ట్రాల వ్యతిరేకత వల్ల మోదీ కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. ప్రతి రాష్ట్రంలో 50శాతం సీట్లు పెంచుతామని చెబుతున్నారు. ఇలా చేస్తే.. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో సీట్లు బాగా పెరగనున్నాయి. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య లోక్‌సభ సీట్లలో అంతరం భారీగా పెరుగుతుంది. సీట్ల పెంపు తర్వాత దక్షిణాదిలో 195 లోక్‌సభ స్థానాలు అవుతాయి. ఉత్తరాదిలో సీట్లు 620కి పెరుగుతాయి. ఉత్తర, దక్షిణాది మధ్య ప్రస్తుతం ఉన్న 210 సీట్ల అంతరం 412కి పెరుగుతుంది. ఎన్డీయే ప్రభుత్వంలో దక్షిణాది రాష్ట్రాలకు ఏమాత్రం ప్రాధాన్యం దక్కడం లేదు. కేంద్రంలోని కీలక శాఖలు ఏవీ దక్షిణాది రాష్ట్రాలకు ఇవ్వడం లేదు. సీట్లు పెంచాలనుకుంటే అఖిలపక్షాన్ని పిలిచి మాట్లాడాలి. ఏ ప్రాతిపదికన 50 శాతం సీట్లు పెంచుతారు? సీట్లు 50 శాతం పెంచాలని మోదీకి ఏ దేవుడు చెప్పాడు? 50శాతం సీట్లు పెంచితే ఉత్తరాది, దక్షిణాది మధ్య తీవ్ర అంతరం ఏర్పడుతుంది. దక్షిణాదిపై చూపుతున్న వివక్షతో దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది.

## టీజీ టెట్ నోటిఫికేషన్

- 15 నుంచి 30 వరకు దరఖాస్తులు
- జూన్ 15 నుంచి 30 వరకు పరీక్షలు



**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తెలంగాణలోని టీచర్ ఉద్యోగ అభ్యర్థులకు గుడ్ న్యూస్ వచ్చేసింది. కొత్తగా టెట్ నోటిఫికేషన్ (జూన్ సెషన్ ) నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు విద్యాశాఖ ప్రాథమిక వివరాలను ప్రకటించింది. టీజీ టెట్ పూర్తిస్థాయి వివరాలతో కూడిన వివరాలు ఏప్రిల్ 15వ తేదీన అందుబాటులోకి వస్తుంది. ఇదే రోజు నుంచి ఆన్ లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయి. అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 30వ తేదీ వరకు అప్లయ్ చేసుకోవచ్చు.

4లో..

## సమ్మెపై ఆలోచించండి.. తొందరపడొద్దు

- మంత్రి పొన్నం ప్రభాకర్
- ఆర్టీసీ విలీనం, యూనియన్ అంశంపై కమిటీ
- మిగతా అంశాలు క్లియర్ చేస్తాం
- తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టత

4లో..



## మీ ప్రభుత్వం రైతుల కోసమా? దళారుల కోసమా?

- రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్
- రైతుబంధు వేయరు, బోనస్ ఇవ్వరు
- పండిన పంటను మద్దతు ధరకు కొనరు
- ముఖ్యమంత్రి తక్షణమే స్పందించాలి

9లో..

**సిద్దిపేట, సిటీ టైమ్స్**

కరెంటు ఇవ్వరు, రైతుబంధు వేయరు, బోనస్ ఇవ్వరు, పండిన పంటను మద్దతు ధరకు కొనరు.. మీ ప్రభుత్వం రైతుల కోసమా? లేక కాంట్రాక్టర్లు, దళారుల కోసమా? అని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి జొన్నలు, సన్ ఫ్లవర్, వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట రైతు సేవా కేంద్రంలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు సందర్శించారు. కోటా అయిపోయిందంటూ కొనుగోళ్లు నిలిపివేయడంతో వారం రోజులుగా అక్కడే పడిగాపులు కాస్తున్న రైతుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎందుకు కొనుగోలు చేయడం లేదని అధికారులను నిలదీశారు.





# బెంగాల్ చుట్టూ కంచె

**- అధికారంలోకి రాగానే అదే చేస్తాం**
**- ఎన్నికల ప్రచారంలో అమిత్ షా ప్రకటన**
**- మమత ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి**

**కోల్‌కతా, సిటీ టైమ్స్**

పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి రాగానే రాష్ట్ర సరిహద్దు వెంబడి కంచె ఏర్పాటు చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా పశ్చిమ బర్ధమాన్‌లో అమిత్ షా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నుంచి అక్రమ వలసదారులను తొలగించగలిగేది కేవలం బీజేపీ మాత్రమే అన్నారు. ఇక పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రోజులు దగ్గర పడ్డాయన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే రాష్ట్ర సరిహద్దు వెంబడి కంచె ఏర్పాటుకు బీఎస్ఎఫ్‌కు భూమి కేటాయిస్తామని హామీ ఇచ్చారు.బెంగాల్‌లో మైనార్టీ వర్గాన్ని భయభ్రాంతులకు గురి చేయడానికి మమత ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బెంగాల్ ప్రజలు బాంబులకు ఓట్లతో సమాధానం ఇస్తారని పేర్కొన్నారు. రాష్ట్రం, దేశం నుంచి చొరబాటుదారులను తరమికొట్టేందుకు ఈ ఎన్నికలే ప్రధానం అన్నారు. ఎన్నికల నిష్పక్షపాతంగా జరిగేలా చూసేందుకు ఈసీ తగినంత బలగాలను రాష్ట్రానికి పంపిందని తెలిపారు.

# జనాభా గణనతో పనిలేదు

**- ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చర్చిద్దాం**
**- ఇది 21వ శతాబ్దంలో అతి ముఖ్యమైన నిర్ణయం**

**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

దేశ రాజకీయాల్లో మహిళలకు పెద్దపీట వేసే 'నారీ శక్తి వందన అధినియమ్' అమలు దిశగా అడుగులు వేగవంతమయ్యాయి. సోమవారం విజ్ఞాన్ భవన్‌లో జరిగిన 'నారీ శక్తి వందన అధినియమ్'లో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. ఈ చట్టాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలుపై ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో ప్రత్యేకంగా చర్చించనున్నట్లు ఆయన ప్రకటించారు.

**2029 గడువుపై ఏకాభిప్రాయం**

2023లో ఈ చట్టాన్ని ప్రవేశపెట్టినప్పుడు ఉభయ సభలు ఏకగ్రీవంగా ఆమోదించిన విషయాన్ని ప్రధాని గుర్తు చేశారు. స్పష్టమైన గడువు లేకుండా చట్టాన్ని ఆమోదించడం సరికాదని, అందుకే 2029 నాటికి దీనిని అమలు చేయాలనే ప్రతిపక్షాల అభిప్రాయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిందని పేర్కొన్నారు. చట్టంలోని సాంకేతిక, రాజ్యాంగ పరమైన అంశాలపై ప్రభుత్వం నిరంతరం మేధోమథనం చేస్తోందని, నిపుణుల సలహాలను కూడా తీసుకుంటున్నామని ప్రధాని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ల అమలులో జాప్యాన్ని నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక కీలక మార్పును పరిశీలిస్తోందని చెప్పారు.

మొదట కొత్త జనాభా గణన, నియోజకవర్గాల పునర్విభజన పూర్తయిన తర్వాతే రిజర్వేషన్లు అమలు చేయాలని భావించారు. జనాభా గణనలో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో, మహిళా రిజర్వేషన్లను మరింత వాయిదా వేయకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే 2011 జనాభా గణన లెక్కల ఆధారంగానే రిజర్వేషన్ల ప్రక్రియతో ముందుకు వెళ్లాలని కేంద్రం ఆలోచిస్తుంది. మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలనే చర్చ గత నాలుగు దశాబ్దాలుగా సాగుతోందని, దీని వెనుక ఎన్నో తరాల కృషి ఉందని మోడీ అన్నారు. "మన పార్లమెంటు ఒక నూతన చరిత్రను సృష్టించేందుకు చేరువలో ఉంది. సామాజిక న్యాయం అనేది కేవలం నినాదం కాకుండా, మన పని సంస్కృతిలో భాగం కావాలి" అని ప్రధాని చెప్పారు. సమానత్వంతో కూడిన భారతదేశం అనే తీర్మానాన్ని నెరవేర్చేందుకు ఈ అడుగు అత్యంత కీలకమని ప్రధాని అభివర్ణించారు.

**21వ శతాబ్దంలో అతి ముఖ్యమైన నిర్ణయం**

భారత సరికొత్త చరిత్ర లిఖించడానికి అతి చేరువలో ఉందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈ 21వ శతాబ్దంలో అతి పెద్ద నిర్ణయాల్లో ఒకదానిని భారత్ తీసుకోబోతోందని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ను ఉద్దేశించి సోమవారం దిల్లీలో నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ''భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారు. మహిళల రిజర్వేషన్ల బిల్లు అత్యావశ్యకం. సుదీర్ఘ కాలం తర్వాత ఈ బిల్లు వస్తోంది. ప్రతి పార్టీ దీన్ని ముందుకు తీసుకెళ్లాలి. 2029లోగా మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలి'' అని మోదీ వ్యాఖ్యానించారు.

# కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు

**బహిరంగంగా సారీ చెప్పాలని డిమాండ్**

**హైదరాబాద్, సిటీ టైమ్స్**


తెలంగాణలో అంగన్వాడీ టీచర్లకు కొనుగోలు చేసిన సెల్‌ఫోన్ల అంశం అధికార విపక్షాల మధ్య తీవ్ర మాటల యుద్ధానికి కారణం అవుతోంది. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క లక్ష్యంగా బీఆర్ఎస్ నేతలు మీడియా, సోషల్ మీడియాలో తీవ్ర అవినీతి ఆరోపణలు గుప్పిస్తున్నారు. దీనిపై ఇప్పటికే తీవ్రంగా స్పందించిన మంత్రి సీతక్క.. చెప్పు తెగుతుంది అంటూ తీవ్ర హెచ్చరికలు చేశారు. అయినప్పటికీ బీఆర్ఎస్ నేతలు వెనక్కి తగ్గకపోవడంతో మరోసారి మంత్రి సీతక్క స్పందించారు.

ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంత్రి సీతక్క.. తాజాగా లీగల్ నోటీసులు జారీ చేశారు. అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు కొనుగోలు చేసిన అంశంపై బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నారని ఆ లీగల్ నోటీసుల్లో పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలు చేస్తూ.. తన ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని మంత్రి తెలిపారు.

ఇక ఆ సెల్‌ఫోన్ల కొనుగోలు వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని సీతక్క స్పష్టం చేశారు. ఈ దుష్ప్రచారానికి బాధ్యత కేసీఆర్‌దేనని తేల్చి చెప్పారు. 48 గంటల్లో తనపై చేసిన పోస్టులను సోషల్ మీడియా నుంచి తొలగించి కేసీఆర్ క్షమాపణ చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. లేని పక్షంలో న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఇక ఇటీవలె ములుగులో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించారు. అంగన్వాడీ టీచర్లకు ఒక్కో ఫోన్‌ను రూ.11,650కు కొనుగోలు చేశారని.. అయితే రూ.14 వేలకు కొన్నట్లు బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాను ఎక్కడా అవినీతి చేయలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

మంత్రి సీతక్క శాఖలో రూ.30 కోట్ల కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ సంచలన ఆరోపణలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు 38,130 స్మార్ట్ ఫోన్లు ఇచ్చేందుకు రూ.54.19 కోట్లతో టెండర్లు పిలిచారని తెలిపారు. శాంసంగ్ ఏ06 4జీ మోడల్ ఫోన్లను పంపిణీ చేయాలని నిర్ణయిస్తే.. టెండర్‌లో 5జీ ఫోన్లు అని పేర్కొన్నట్లు ఆరోపించారు. ఆ ఫోన్ ధర రూ.6 వేలేనని.. ప్రభుత్వం మాత్రం రూ.14,215లతో ఒప్పందాలు కుదుర్చుకుందని పేర్కొన్నారు.







# నియోజకవర్గాల పునర్విభజనే అత్యంత ముఖ్యం

**- 'నా మాటే నెగ్గాలి' అన్నట్టు మోదీ వ్యవహారం**

**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

మహిళా రిజర్వేషన్ల బిల్లు కంటే నియోజకవర్గాల పునర్విభజనే అత్యంత ముఖ్యమైన అంశమని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఆ పార్టీ పార్లమెంటరీ ఛైర్ పర్సన్ సోనియా గాంధీ అన్నారు. లోక్ సభలో సీట్లు పెంచేందుకు చేపట్టిన పునర్విభజన ప్రక్రియను రాజ్యాంగంపై చేస్తోన్న దాడిగా అభివర్ణించారు. అంతేగాక, ఎన్నికల సమయంలో 'నారీ శక్తి వందనం అధినియమ్' సవరణ బిల్లును తీసుకురావడంపైనా ఆమె అనుమానాలు వ్యక్తం చేశారు.

''రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌పై కేంద్రం తీసుకొచ్చిన కొత్త ప్రతిపాదనలపై చర్చించేందుకు పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాక సమావేశం ఏర్పాటు చేయాలి. ఈ ప్రతిపాదన గురించి ప్రతిపక్షం



ఒకసారి కాదు ఇప్పటికే మూడు సార్లు కేంద్రానికి లేఖ రాసింది. అయినా అందరికీ ఉపయోగపడే ఈ అభ్యర్థనను ప్రధాని తిరస్కరించారు. దానికి బదులుగా ప్రధానమంత్రి సంపాదకీయాలు రాయడం, రాజకీయ పార్టీలకు విజ్ఞప్తులు చేయడం, ఇతర సమావేశాలు నిర్వహించడం వంటివి చేస్తున్నారు. నిర్ణయాలు తీసుకునే విషయంలో 'నా మాటే నెగ్గాలి' అన్నట్టు ప్రధాని వ్యవహరించడం విచారకరం. రాజకీయ లబ్ధి కోసమే ఎన్నికల వేళ ఈ అంశాలపై కేంద్రం పార్లమెంట్‌లో చర్చ చేపట్టాలని చూస్తోంది'' అంటూ సోనియా గాంధీ విమర్శలు గుప్పించారు.

''లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళా ఎంపీలకు 33 శాతం సీట్లు కేటాయించాలనే ఆలోచనను ప్రతిపక్షం వ్యతిరేకించడం లేదు. 2027 జనాభా లెక్కలకు ముందు జరిగే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను మాత్రమే వ్యతిరేకిస్తున్నాం. అస్పష్టంగా అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేయడం మంచి పద్ధతి కాదు. 'నారీ శక్తి వందన అధినియమ్' సవరణ బిల్లును ఏప్రిల్ 16 నుంచి 18 వరకు జరిగే ప్రత్యేక సమావేశానికి బదులుగా, పార్లమెంట్ వర్షాకాల సమావేశంలోనే తీసుకురావాలి'' అని సోనియా గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# అఖిలపక్ష భేటీలో చర్చించాలి

**- మహిళా బిల్లుకు ప్రతి ఒక్కరూ మద్దతిస్తరు**
**- లోక్‌సభ సీట్ల పెంపు విషయంలోనే భిన్నాభిప్రాయాలు**
**- లోక్‌సభ సీట్ల పెంపు, మహిళా రిజర్వేషన్లు వేర్వేరు**
**- జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచొద్దు**
**- భవిష్యత్‌లో దేశాన్ని బలహీనం చేస్తుంది**
**- ఏ పార్టీకైనా జాతీయ ప్రయోజనాలే ముఖ్యం**



**హైదరాబాద్, సిటీ టైమ్స్**

మహిళా బిల్లుకు ప్రతి ఒక్కరూ మద్దతిస్తారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. లోక్‌సభ సీట్ల పెంపు విషయంలోనే భిన్నాభిప్రాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీని ఉద్దేశిస్తూ సీఎం రేవంత్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "లోక్‌సభ సీట్ల పెంపు విషయంపై అఖిలపక్ష భేటీలో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. లోక్‌సభ సీట్ల పెంపు, మహిళా రిజర్వేషన్లు వేర్వేరనేది ప్రతి పౌరుడికీ తెలుసు. అసెంబ్లీ సీట్లలో మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే దేశం మొత్తం ఆమోదిస్తుంది. మహిళా రిజర్వేషన్ల పేరుతో.. జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచాలని భాజపా చూస్తోంది. దక్షిణాది, చిన్న రాష్ట్రాలకు ఈ విధానం అన్యాయం చేస్తుంది. భవిష్యత్‌లో దేశాన్ని బలహీనం చేస్తుంది. ఏ పార్టీకైనా జాతీయ ప్రయోజనాలే ముఖ్యంగా ఉండాలి'' అని సీఎం పేర్కొన్నారు.


అసెంబ్లీ సీట్లలో మహిళా కోటాను తక్షణమే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఉద్దేశంతో.. దేశంలో జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లను పెంచాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రాల జనాభా ఆధారంగా కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ ప్రక్రియను చేపడితే.. చిన్న రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. మరీ ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు భారీగా పెరగవని పేర్కొన్నారు. ఈ నిర్ణయం ఇప్పటికిప్పుడు రాజకీయంగా లాభం చేకూరొచ్చు కానీ.. భవిష్యత్‌లో దేశాన్ని బలహీనంగా చేస్తుందని వెల్లడించారు. జాతీయ ప్రయోజనాలే ఏ పార్టీకైనా మొదటి ప్రాధాన్యంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. విస్తృతమైన, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని.. కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేవలం జనాభా నిష్పత్తి ఆధారంగా కాకుండా.. డీలిమిటేషన్ ప్రక్రియలో ఇతర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఇంతటి కీలకమైన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను అన్యాయమైన రీతిలో ముందుకు నెట్టకుండా.. అన్ని పార్టీల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయాన్ని నిర్మించాలని కోరుతున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు.

# బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు

**నిజామాబాద్, సిటీ టైమ్స్**

నిజామాబాద్ మీడియా సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరు పార్టీ స్థాపించినా, పాదయాత్ర చేసినా తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టే పాదయాత్రను తాము స్వాగతిస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ ప్రతి రాజకీయ కార్యక్రమాన్ని ఆదరిస్తామన్నారు. బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పోటీ లేదు అని మహేష్ కుమార్ పేర్కొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ పేరు మార్చినా, కొత్త పేర్లతో వచ్చినా వచ్చే ఎన్నికల్లో అధికారం మాత్రం కాంగ్రెస్‌దే అని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు కలిసి పోటీ చేసినా ప్రజలు తమ వెంటనే ఉంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తమకు గట్టి పోటీదారులే లేరన్నారు. గత



పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆ కాలంలో రాష్ట్రంలో విధ్వంసకర పరిస్థితులు నెలకొన్నాయని, ముఖ్యంగా సింగరేణిలో జరిగిన ఒప్పందాలు అన్నీ గత ప్రభుత్వ కాలంలోనే జరిగాయని పేర్కొన్నారు. సింగరేణిలో జరిగిన అవినీతిని కార్మికులు ఎప్పటికీ మరిచిపోరని మహేష్ గౌడ్ చెప్పుకొచ్చారు.

బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో మళ్లీ పునరుజ్జీవం పొందే అవకాశం లేదని టీపీసీసీ చీఫ్ అన్నారు. కల్వకుంట్ల కవితకు ఫండింగ్ చేయాల్సిన అవసరం తమకు లేదన్నారు. పోచారం చేసిన వ్యాఖ్యలపై కూడా ఆయన స్పందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని, కొన్ని ఆర్థిక ఇబ్బందులు ఉండటం సహజమని తెలిపారు. పోచారం పెద్ద మనసుతో పరిస్థితిని అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రతినెలా సుమారు 7 వేల కోట్ల రూపాయల అప్పులు కాంగ్రెస్ చెల్లిస్తోందని, అయినప్పటికీ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

# దోస్త్ నోటిఫికేషన్ విడుదల

**- మే 15 నుండి మే 23 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్-రిపోర్టింగ్**

**హైదరాబాద్, సిటీ టైమ్స్**



తెలంగాణలోని డిగ్రీ కళాశాలల్లోని అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు 202627 విద్యా సంవత్సరానికిగాను డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదలైంది. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకృష్ణ రెడ్డి మూడు దశల ప్రవేశ ప్రక్రియను వివరిస్తూ అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేశారు. షెడ్యూల్ ప్రకారం.. మొదటి దశ రిజిస్ట్రేషన్లు ఏప్రిల్ 15 నుండి మే 7 వరకు, వెబ్ ఆప్షన్లు ఏప్రిల్ 30 నుండి మే 8 వరకు అందుబాటులో ఉంటాయి. మొదటి దశ సీట్ల కేటాయింపును మే 14న ప్రకటిస్తారు, ఆ తర్వాత మే 15 నుండి మే 23 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్ ఉంటుంది.

రెండో దశ రిజిస్ట్రేషన్లు మే 15 నుండి మే 25 వరకు జరుగుతాయి. వెబ్ ఆప్షన్లు మే 26 వరకు అందుబాటులో ఉంటాయి. ఈ దశకు సీట్ల కేటాయింపు మే 30న జరగనుంది. సెల్ఫ్ రిపోర్టింగ్ మే 31 నుండి జూన్ 5 వరకు జరుగుతుంది. ఫేజ్ 3 రిజిస్ట్రేషన్లు మే 31 నుండి జూన్ 15 వరకు జరుగుతాయి. వెబ్ ఆప్షన్లు జూన్ 16 వరకు అందుబాటులో ఉంటాయి. తుది సీట్ల కేటాయింపును జూన్ 20న విడుదల చేస్తారు. అభ్యర్థులు జూన్ 20 నుండి జూన్ 25 మధ్య ఆన్‌లైన్ రిపోర్టింగ్ పూర్తి చేయాల్సి ఉంటుంది. తెలంగాణ వ్యాప్తంగా డిగ్రీ కోర్సులలో ప్రవేశం కోరుకునే విద్యార్థులు షెడ్యూల్‌ను జాగ్రత్తగా ఫాలో కావాలి. నిర్దేశించిన కాలపరిమితిలోగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించడమైనది.

**ముఖ్యమైన తేదీలు**

**ఏప్రిల్ 15 నుంచి మే 7 వరకు దోస్త్ ఫస్ట్ ఫేజ్ రిజిస్ట్రేషన్.**
**ఏప్రిల్ 30 నుంచి మే 8 వరకు ఫస్ట్ ఫేజ్ వెబ్ ఆప్షన్స్.**
**మే 14న ఫస్ట్ ఫేజ్ సీట్ అలాట్మెంట్ ఉంటుంది.**
**ఫస్ట్ ఫేజ్ ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ మే 15 నుంచి 23 వరకు ఉండనుంది.**
**సెకండ్ ఫేజ్ రిజిస్ట్రేషన్ మే 15 నుంచి మే 25 వరకు జరుగుతుంది.**
**సెకండ్ ఫేజ్ వెబ్ ఆప్షన్స్ మే 15 నుంచి మే 26 వరకు నిర్వహిస్తారు.**
**మే 30న సెకండ్ ఫేజ్ సీట్ అలాట్మెంట్ జరుగుతుంది.**
**సెకండ్ ఫేజ్ ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ మే 31 నుంచి జూన్ 5 వరకు ఉండనుంది.**
**థర్డ్ ఫేజ్ రిజిస్ట్రేషన్ మే 31 నుంచి జూన్ 15 వరకు నిర్వహిస్తారు.**
**థర్డ్ ఫేజ్ వెబ్ ఆప్షన్లు మే 31 నుంచి జూన్ 16 వరకు చేస్తారు.**
**థర్డ్ ఫేజ్ సీట్ అలాట్మెంట్ జూన్ 20న చేస్తారు.**
**ఆన్‌లైన్ రిపోర్టింగ్ జూన్ 20 నుంచి జూన్ 25 వరకు జరుగుతుంది.**

# ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన





- వినతుల వెల్లువ...
  అత్యధికంగా టౌన్ ప్లానింగ్ సమస్యలు
- కమిషనర్‌తో పౌరుల ముఖాముఖి... తక్షణ చర్యలకు ఆదేశాలు
- మొత్తం 54 వినతులు...

**ఆక్రమణలు, పారిశుద్ధ్యం సమస్యలు వెల్లడి**

**సైబరాబాద్, ఏప్రిల్ 13 (సిటీటైమ్స్):**

పౌరుల సమస్యలను నేరుగా వినేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహించిన వారాంతపు 'ప్రజావాణి' కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని కమిషనర్ శ్రీజన పేర్కొన్నారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 54 వినతులు వచ్చాయని తెలిపారు. కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పౌరులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు విన్నారు. అందిన ప్రతి వినతిపై వెంటనే చర్యలు చేపట్టాలని, నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విభాగాల వారీగా టౌన్ ప్లానింగ్‌కు సంబంధించినవి అత్యధికంగా 38 ఉండగా, ఎన్‌క్రోచ్‌మెంట్ 5, రెవెన్యూ 3, పారిశుద్ధ్యం 4, క్రీడలు 2, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ 1, ఫైనాన్స్, అకౌంట్స్‌కు 1 వినతి చొప్పున నమోదయ్యాయని, ప్రజావాణి ద్వారా పౌరులు తమ సమస్యలను నేరుగా వెల్లడించే అవకాశం కలుగుతోందని, మున్సిపల్ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. పౌరుల భాగస్వామ్యాన్ని పెంచుతూ సేవలను మరింత చేరువ చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ప్రజల అవసరాలకు వెంటనే స్పందించే విధంగా కార్పొరేషన్ పనిచేస్తోందని వెల్లడించారు.

# ఇంట్రెక్ ఇండియా, వృక్షిత్ ఫౌండేషన్ శుభ్రత యజ్ఞం






- వారాంతాల్లో శుభ్రత కోసం ఐటీ ఉద్యోగుల ముందడుగు
- చెరువుల పరిసరాల్లో క్లీన్ డ్రైవ్... ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపులు
- కుటుంబాలతో కలిసి సేవా కార్యక్రమాలు
- పర్యావరణ పరిరక్షణకు పిలుపు

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 13 (సిటీటైమ్స్):**

చెరువుల వద్ద పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించేందుకు ఐటీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు వారాంతాల్లో రంగంలోకి దిగుతున్నారు. క్లీన్ డ్రైవ్‌లతో పరిసరాల శుభ్రతకు కృషి చేస్తున్నారు. ఇంట్రెక్ ఇండియా, వృక్షిత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రతి వారాంతంలో సభ్యులు కలిసి మియాపూర్, అమీన్‌పూర్ చెరువుల పరిసరాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరి తొలగిస్తున్నారు. 2019 నుంచి ఈ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. వేలాది మంది సభ్యులతో పలు నగరాల్లో కార్యక్రమాలు విస్తరించాయని పేర్కొన్నారు. శుభ్రతతో పాటు మొక్కలు నాటే కార్యక్రమాలు కూడా చేపడుతున్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, చెట్లను పెంచాలని సభ్యులు పిలుపునిచ్చారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ముందుకు వచ్చి నగరాన్ని శుభ్రంగా ఉంచేందుకు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దినేష్, వికాష్, ఆజేష్ శర్మ, భువన్, ఇలాస్, మహునా, యష్ రాజ్, లౌకిక్, మౌనిక, హరి, భువి, కిత్విక్, రాకేష్, నివేదిత, జిలేక్, సచిన్, కౌశిక్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి విద్యామందిరంలో మల్టీపర్పస్ హాల్ ప్రారంభం





- విద్యార్థుల అభివృద్ధికి ఆధునిక సౌకర్యాలు అవసరం
- పీఏసీ చైర్మన్ గాంధీ
- దాతల సహకారంతో నిర్మాణం... సేవాభావంతో ముందుకు రావాలని పిలుపు

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 13 (సిటీటైమ్స్):**

చందానగర్‌లోని సరస్వతి విద్యామందిర్ పాఠశాలలో నిర్మించిన మల్టీపర్పస్ హాల్‌ను సోమవారం పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, నార్నె శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్‌కు చెందిన ఘట్టమనేని బాబూరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఆధునిక విద్యా విధానంలో స్మార్ట్ బోర్డులతో కూడిన తరగతి గదులు అవసరమన్నారు. విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. శిశుమందిరాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలను అభినందిస్తూ, సేవాభావంతో మరింత మంది ముందుకు రావాలని సూచించారు. మల్టీపర్పస్ హాల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో లక్ష్యాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. హాల్ నిర్మాణానికి సహకరించిన మానుకొండ జగన్మోహన్ రావు, యు.వి. రమణ మూర్తి, కోడే లీలావతి, కోడే గోపాలరావు, రావిపాటి స్వప్న, వలిగే పవన్ కుమార్ తదితర దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రఘుపతి రెడ్డి, అశోక్ గౌడ్, జనార్దన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వంగల్లు రామచంద్రారెడ్డి, జి. నాగభూషణరావు, కె. సుదీప్ రెడ్డి, ఎం. నరేంద్ర ప్రసాద్, ధీరజ్ కుమార్, శ్రీపాల్ రెడ్డి, దుర్గా మహేశ్వరావు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న కాసాని వీరేష్ ముదిరాజ్ ప్రత్యేకపూజ**

**బాచుపల్లి, సిటీటైమ్స్:**
బాచుపల్లిలోని కాసాని జిఆర్ నందనవనం కాలనీలో సోమవారం శ్రీ రాజరాజేశ్వర స్వామి (మరకత లింగం) విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా వైభవోపేతంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ప్రజలు అంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.







# అదుపు తప్పిన డివైడర్ కు ఢీకొన్న బైక్

- యువ ఉద్యోగి మృతి, ప్రాణాపాయ స్థితిలో మరో వ్యక్తి
- పీజేఆర్ ఫ్లైఓవర్ సమీపంలో తెల్లవారుజామున దుర్ఘటన
- తలకు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే యువకుడు మృతి
- ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న యువకుడు

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 13 (సిటీటైమ్స్):**

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని పీజేఆర్ ఫ్లైఓవర్ సమీపంలో తెల్లవారుజామున జరిగిన బైక్ ప్రమాదంలో ప్రైవేట్ ఉద్యోగి మృతి చెందగా, మరో యువకుడు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హఫీజ్‌పేట్ మార్తాండ నగర్‌కు చెందిన పిల్లి కళ్యాణ్ (28), ప్రైవేట్ ఉద్యోగి, ఈ నెల 13న ఉదయం సుమారు 9 గంటల సమయంలో పోలీసులకు ఫిర్యాదు ఇచ్చాడు. అదే రోజు తెల్లవారుజామున 4 గంటల సమయంలో అతను తన స్నేహితులు గణేష్, వికాస్ కుమార్ నెపాక్ (25), భారత్ కుమార్ తో కలిసి టిఫిన్ కోసం నానక్‌రామ్‌గూడ వైపు బయలుదేరాడు. అక్కడ టిఫిన్ దొరకకపోవడంతో తిరిగి హఫీజ్‌పేట్ వైపు వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. పీజేఆర్ ఫ్లైఓవర్ సమీపంలో ముందుగా వెళ్తున్న వికాస్ కుమార్ నెపాక్, భారత్ కుమార్ ఉన్న బైక్‌ను అనుసరిస్తూ వస్తుండగా, బైక్ నడిపిన వ్యక్తి అతి వేగంతో నిర్లక్ష్యంగా నడపడంతో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వికాస్ కుమార్ నెపాక్ తలకు తీవ్ర గాయాలతో కిందపడగా, 108 అంబులెన్స్ ద్వారా ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. భారత్ కుమార్ తీవ్ర గాయాలతో హైటెక్‌సిటీ మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. ప్రమాదం నిర్లక్ష్య డ్రైవింగ్ వల్లే జరిగిందని ఫిర్యాదుదారు తెలిపిన నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## నానక్‌రామ్‌గూడలో

# గంజాయి కలకలం

- గంజాయి విక్రయానికి యత్నం
- అర్ధరాత్రి దాడులతో భగ్నం
- హనుమాన్ ఆలయం సమీపంలో పోలీసులు, ఎస్ఓటీ సంయుక్త దాడి
- 2.398 కిలోల గంజాయి స్వాధీనం
- అదుపులోకి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, క్యాబ్ డ్రైవర్...
- వెలుగులోకి ఒడిశా సరఫరా లింక్, ఇద్దరు పరార్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 13 (సిటీటైమ్స్):**



మహా నగరంలో గంజాయి విక్రయ యత్నం చేస్తున్న ఇద్దరిని గచ్చిబౌలి పోలీసులు, ఎస్ఓటీ శేరిలింగంపల్లి పోలీసులు సంయుక్త దాడిలో అదుపులోకి తీసుకొని 2.398కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, విశ్వసనీయ సమాచారంపై సోమవారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో నానక్‌రామ్‌గూడలోని హనుమాన్ ఆలయం సమీపంలో దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమానంద్ మల్లిక్ (24), సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, విశాల్ అలియాస్ విషు (26), క్యాబ్ డ్రైవర్ పట్టుబడ్డారు. వారి వద్ద తనిఖీ చేయగా గోధుమరంగు టేప్‌తో చుట్టిన మూడు ప్యాకెట్లలో 2.398 కిలోల గంజాయి (మొత్తం బరువు 2.592 కిలోలు) లభించింది. విచారణలో ఒడిశాకు చెందిన రాఘవేంద్ర నుంచి గంజాయి తెప్పించుకుని నగరంలో విక్రయానికి సిద్ధమైనట్లు నిందితులు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో రాఘవేంద్రతో పాటు ఆకాష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. పట్టుబడిన ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.








# టీజీ టెట్ నోటిఫికేషన్

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తెలంగాణలోని టీచర్ ఉద్యోగ అభ్యర్థులకు గుడ్ న్యూస్ వచ్చేసింది. కొత్తగా టెట్ నోటిఫికేషన్ (జూన్ సెషన్ ) నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు విద్యాశాఖ ప్రాథమిక వివరాలను ప్రకటించింది. టీజీ టెట్ పూర్తిస్థాయి వివరాలతో కూడిన వివరాలు ఏప్రిల్ 15వ తేదీన అందుబాటులోకి వస్తుంది. ఇదే రోజు నుంచి ఆన్ లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయి. అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 30వ తేదీ వరకు అప్లయ్ చేసుకోవచ్చు.

ఈ ఏడాది టీజీ టెట్ పరీక్షలను కంప్యూటర్ ఆధారిత పరీక్ష పద్ధతిలో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించనున్నారు. జూన్ 15, 2026 నుంచి ఈ పరీక్షలు ప్రారంభమవుతాయి. జూన్ 30, 2026 వరకు వివిధ విడతల్లో ఈ పరీక్షలు జరుగుతాయి. అభ్యర్థుల సంఖ్య, విడతలను బట్టి పరీక్షా కేంద్రాలను కేటాయించనున్నారు.

టీజీ టెట్ నోటిఫికేషన్ ముఖ్యమైన తేదీలు :
టీజీ ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం ఏప్రిల్ 15, 2026.
దరఖాస్తుకు చివరి తేదీ ఏప్రిల్ 30, 2026.
టీజీ టెట్ పరీక్షలు ప్రారంభం జూన్ 15, 2026

అర్హులైన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ https://schooledu.telangana.gov.in ద్వారా తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాల్సి ఉంటుంది. పరీక్షా ఫీజు, సిలబస్ మరియు అర్హత ప్రమాణాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఏప్రిల్ 15న విడుదలయ్యే ఇన్ఫర్మేషన్ బులిటెన్‌లో ఉంటాయి.

టెట్ పరీక్షలో ఒక్కసారి అర్హత సాధిస్తే ఏ డీఎస్సీ పరీక్షనైనా రాసుకోవచ్చు. అర్హత సాధించిన అభ్యర్థులు ఎన్నిసార్లు అయినా టెట్ రాయవచ్చు. ఎక్కువ స్కోర్ ఉన్న టెట్ పరీక్షనే పరిగణనలోకి తీసుకుంటారు. మొత్తం 150 మార్కులకు ఈ ఎగ్జామ్ నిర్వహిస్తారు. ప్రస్తుతం సర్వీస్‌లో ఉన్న టీచర్లకు కూడా టెట్ తప్పనిసరి కావడంతో చాలా మంది హాజరయ్యే అవకాశం ఉంటుంది.టెట్ పరీక్షలో అర్హత సాధిస్తేనే డీఎస్సీ రాయటానికి వీలవుతుంది. ఇక ఈ పరీక్షలో ఓసీ అభ్యర్థులు 60 శాతం మార్కులు సాధించాల్సి ఉంటుంది. ఇక బీసీ అభ్యర్థులు 50 శాతం, ఎస్టీ, ఎస్సీ, పీహెచ్, ఎక్స్ సర్వీస్ మెన్ 40 శాతం అర్హత మార్కులు సాధించాల్సి ఉంటుంది.

## సమ్మెపై ఆలోచించండి..
# తొందరపడొద్దు

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మెపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. రెండు అంశాలపై ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. కమిటీ నుంచి పూర్తి వివరాలు వచ్చిన తర్వాత కార్మికులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆర్టీసీ విలీనం, యూనియన్ అంశంపై కమిటీ వేసినట్లు తెలిపారు. మిగతా అంశాలు క్లియర్ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికులు ఆలోచించాలని.. తొందర పడవద్దని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

సమ్మెకు సిద్ధమవుతున్న ఆర్టీసీ కార్మికులు.. ఈరోజు సాయంత్రం 4 గంటలకు లేబర్ కమిషనర్‌తో చర్చలు జరపాలని నిర్ణయించారు. లేబర్ కమిషనర్ కార్యాలయం వద్దకు భారీగా ఆర్టీసీ కార్మికులు చేరుకోవాలని జేఏసీ పిలుపునిచ్చింది. చర్చల అనంతరం సమ్మె తేదీ ప్రకటించే అవకాశం ఉంది . ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించకపోతే ఈనెల 20 నుంచి సమ్మెకు వెళ్లాలని ఆర్టీసీ కార్మికులు యోచిస్తున్నట్లు సమాచారం. మార్చి 13న యాజమాన్యానికి ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే.

తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ)ను ప్రభుత్వంలో విలీనంతోపాటు.. సిబ్బంది సమ్మె అంశంపై స్పందించారు. ఆర్టీసీని విలీనం చేయాలనే అంశం ప్రస్తుతం కమిటీ దగ్గర ఉందని తెలిపారు. ఇక ఆర్టీసీ సిబ్బంది సమ్మె విషయంలో 2 సమస్యలపై మినహా మిగిలిన అన్ని అంశాలపై చర్చించేందుకు రాష్ట్ర సర్కార్ రెడీగా ఉందని తేల్చి చెప్పారు. ఆర్టీసీ సిబ్బందికి ఉన్న అంశాలు అన్నీ పరిష్కరిస్తామని.. ఎవరో ప్రేరేపించిన సమ్మెలకు వెళ్లొద్దని సూచించారు.

ఆర్టీసీ సిబ్బందికి పెండింగ్ డీఏలు ఇప్పటికే ఇచ్చామని.. పీఆర్సీ ఇవ్వడంపై ఆలోచన చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్‌అలైవ్ అనే కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను.. రవాణా శాఖ అధికారులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ విడుదల చేశారు.ఈనెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు రోడ్డు భద్రత కోసం పోలీస్ శాఖ, రవాణా శాఖ కలిసి అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రవాణా శాఖ రూల్స్, రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలపై చర్చించి.. వాటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవడానికే ఈ అరైవ్‌అలైవ్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం తెలంగాణ రవాణా శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని.. అదే సమయంలో ట్రాఫిక్ రూల్‌స్‌కు కఠినంగా అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ 6 రోజుల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రవాణా శాఖ పరంగా సమీక్షలు చేపట్టనున్నట్లు మంత్రి పొన్నం వెల్లడించారు. ప్రమాదాలను నివారించడం, ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోకుండా చూడటమే ఈ అరైవ్‌అలైవ్ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ప్రమాదం జరిగిన గంటలో అంటే గోల్డెన్ అవర్‌లో రోడ్డు ప్రమాద బాధితులను ఆస్పత్రిలో చేర్పిస్తే రహవీర్ అవార్డుతో సత్కరిస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు.. రాష్ట్రవ్యాప్తంగా చెక్ పోస్ట్‌లు తీసివేసి.. రవాణా శాఖలో కీలక సంస్కరణలను తీసుకొచ్చినట్లు మంత్రి పొన్నం వెల్లడించారు. అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు రవాణా నిబంధనలు వివరించేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఆర్టీసీలో 30 ఏళ్ల సర్వీసులో ఉండి.. ఒక్క యాక్సిడెంట్ కూడా చేయని వారికి రాష్ట్ర ప్రభుత్వం సన్మానం చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ప్రతీ జిల్లాలో రోడ్ సేఫ్టీ సమావేశాలు నిర్వహించాలని ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారులను మంత్రి ఆదేశాలు జారీ చేశారు.



# అదుపుతప్పి పల్టీ కొట్టిన కారు...యువతి మృతి

**- వట్టినాగులపల్లి–నియోపోలిస్ సమీపంలో ఓఆర్ఆర్‌పై ఘటన**
**- లారీని ఢీకొట్టిన కారు పల్టీ**
**- అదే ప్రమాదంలో డ్రైవర్, బాలికకు గాయాలు... ఆస్పత్రుల్లో చికిత్స**






**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 13 (సిటీటైమ్స్):**

ఓఆర్ఆర్‌పై వట్టినాగులపల్లి-నియోపోలిస్ సమీపంలో జరిగిన కారు ప్రమాదంలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్న యువతి మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో పటాన్‌చెరు ప్రాంతానికి చెందిన అయూబ్ అలీ (45) ఫిర్యాదు ఇచ్చాడు. అదే రోజు మధ్యాహ్నం 12 గంటల సమయంలో అంజుమ్ (18), తన చెల్లెలు జైనబ్ (12)తో కలిసి కారులో వండర్‌లాకు వెళ్లేందుకు బయలుదేరింది. వాహనం మహమ్మద్ అబ్దుల్ ముక్తదర్ (20) నడిపాడు. మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో వట్టినాగులపల్లి సమీపంలోని ఓఆర్ఆర్‌పై ముందుగా వెళ్తున్న లారీని కారు ఢీకొట్టింది. దీంతో వాహనం అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో అంజుమ్ తీవ్ర గాయాలతో మృతి చెందింది. డ్రైవర్ ముక్తదర్, జైనబ్ గాయపడ్డారు. ప్రమాదం జరిగిన విషయంపై పోలీసుల నుంచి సమాచారం అందినట్లు ఫిర్యాదుదారు తెలిపాడు. మృతదేహాన్ని ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించి భద్రపరిచినట్లు, గాయపడిన వారిని కాంటినెంటల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రోడ్డు ఆక్రమణలను ఉపేక్షించేది లేదు





**- ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ హెచ్చరిక**
**- గాజులరామారంలో రోడ్డు ఆక్రమణలను తొలగింపు**

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్13(సిటీటైమ్స్):**

రోడ్డు ఆక్రమణలను ఉపేక్షించేది లేదని గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ హెచ్చరించారు. సోమవారం గాజులరామారం సర్కిల్ పరిధిలోని గాజులరామారంలో రహదారి అక్రమ ఆక్రమణలను సిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది సహకారంతో తొలగించారు. సర్కిల్ పరిధిలో రహదారులపై అక్రమ ఆక్రమణలు చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది ఎసిపి సుమిత్ర, టిపిఎస్ మచెందర్ ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, లా అండ్ ఆర్డర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిషేధిత భూములలో నిర్మాణాలు ఎలా?

- రెవెన్యూ రికార్డులలో అవి నిషేధిత భూములు
- క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అక్రమంగా నిర్మాణాలు
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు
- దుండిగల్ సర్కిల్ పరిధి సర్వే 168 అన్యాక్రాంతం
- అడ్డుకోవాల్సిన అధికారులే అక్రమాలకు వత్తాసు?
- చట్టాన్ని కాపాడాల్సిన వారే సహకరిస్తున్నవైనం?



**దుండిగల్ సర్కిల్,ఏప్రిల్13(సిటీటైమ్స్):**

రెవెన్యూ రికార్డులలో మాత్రమే నిషేధిత భూములుగా నిలుస్తున్నాయి. నిజానికి క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా వెలుగులోకి వస్తుంది. నిషేధిత భూములలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని చట్టాలు స్పష్టంగా చెబుతున్నా కబ్జాదారులు మాత్రం ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టి చట్టాలను సంరక్షించే అధికారులను తమ చుట్టాలుగా మార్చుకుంటున్నారు అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దుండిగల్ సర్కిల్ గండిమైసమ్మ చౌరస్తాలోని నిషేధిత జాబితాలో గల సర్వే నెంబర్ 168లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టడమే నిదర్శనమని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**నిషేధిత భూముల్లో అక్రమ నిర్మాణాలు**

దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ , టౌన్ ప్లానింగ్ విభాగం ఎసిపి స్థాయి అధికారులు అక్రమార్కులకు అండగా ఉండటంతోనే యథేచ్ఛగా నిషేధిత భూములలో భవన నిర్మాణాలు చేపట్టిన బిల్డర్లు చెలరేగుతున్నారని అపవాదులు వెలువడుతున్నాయి. దుండిగల్ సర్కిల్ పరిధిలోని గండిమైసమ్మ చౌరస్తాలో నిషేధిత జాబితాలో ఉన్న సర్వే 168లో గల భూమిలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు పలుమార్లు దుండిగల్ టౌన్ ప్లానింగ్ డిసికి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన అధికారులే అక్రమార్కులకు కొమ్ముకాస్తూ దర్జాగా నిర్మించడానికి సహకరిస్తున్నారని బహిరంగంగా విమర్శలు వస్తున్నాయి. దుండిగల్ సర్కిల్లో పుట్టగొడుగుల ఎక్కడపడితే అక్కడా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ వ్యవస్థ ఉన్నట్టా లేనట్టా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దుండిగల్ సర్కిల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై నిషేధిత జాబితా 22ఏ లో నిర్మిస్తున్న భవనాలపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.








# బాలికల ఆరోగ్య రక్షణకు మరో ముందడుగు

**- పానగల్ పీహెచ్‌సీలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభించిన సర్పంచ్ సత్తూరి నాగలక్ష్మి**

**పానగల్ సిటీటైమ్స్ ఏప్రిల్ 13:-**

మండలంలోని గ్రామాలలో బాలికల ఆరోగ్య రక్షణకు మరో ముందడుగు పడిందని హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించించుకోవటం ద్వారా గర్భాశయ క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు వ్యాక్సిన్ ఉపయోగ పడుతుందని పానగల్ గ్రామ సర్పంచ్ సత్తూరి నాగలక్ష్మి నరేందర్ గౌడ్ అన్నారు. పానగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సోమవారం మండల వైద్యాధికారి డా. చంద్రశేఖర్ తో కలసి సర్పంచ్ నాగలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని, 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల 3 నెలల లోపు ఉన్న బాలికలు తప్పనిసరిగా ఈ టీకాను వేయించుకోవాలని సూచించారు. ఈ వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్‌తో పాటు ఇతర సంబంధిత క్యాన్సర్లను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో ఆరోగ్య రక్షణ కోసం ఇది ఒక సువర్ణావకాశమని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ముందస్తు జాగ్రత్తగా ఈ టీకాను వేయించాలని ఆయన కోరారు. ఆధార్ కార్డు తీసుకుని అర్హులైన బాలికలు సమీప పీహెచ్‌సీకి వచ్చి వ్యాక్సినేషన్ పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శాంతమ్మ, సుమనశ్రీ, హెల్త్ అసిస్టెంట్లు రామచందర్, శాంతమ్మ, వసంత, ల్యాబ్ టెక్నీషియన్ శిరీష, డేటా ఎంట్రీ ఆఫీసర్ వెంకటేష్, ఆశా కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కానిస్టేబుళ్ల బదిలీలు చేపట్టడం సంతోషకరం

**- హరి కిరణ్ ను టార్గెట్ చేస్తున్నట్లుగా లచ్చిరెడ్డి వ్యవహార తీరు....**
**- లచ్చిరెడ్డి అక్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధమా..?...**
**- బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ డా. రాచాల యుగంధర్ గౌడ్..**

**హైద్రాబాద్ సిటీ టైమ్స్ ఏప్రిల్ 13**




గత ఎనిమిది ఏళ్లకు పైగా బదిలీలకు నోచుకోని ఎక్సైజ్ కానిస్టేబుళ్ల బదిలీల ప్రక్రియను తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపట్టడం సంతోషకరమని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో మీడియాతో మాట్లాడుతూ.... ఎక్సైజ్ శాఖలో పెండింగ్లో ఉన్న బదిలీల ప్రక్రియ చేపట్టాలని బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి, చీఫ్ సెక్రటరీకి, ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి, ఎక్సైజ్ మంత్రికి పలుమార్లు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. బీసీ పొలిటికల్ జేఏసీ విజ్ఞప్తి మేరకు దాదాపు 2000 మందికి ప్రయోజనం చేకూరే బదిలీలు చేపట్టిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, అబ్కారీ మంత్రికి కమిషనర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. అదేవిధంగా కమిషనర్ హరి కిరణ్ మీద జరుగుతున్న ప్రచారాన్ని బీసీ పొలిటికల్ జేఏసీ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు.ఐఏఎస్ స్థాయి అధికారులు ఆ విధంగా ఎక్కడ మాట్లాడడం జరగదని, ఒకవేళ కమిషనర్ హరి కిరణ్ తప్పుగా మాట్లాడడం జరిగితే అట్టి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తామని అన్నారు. కేవలం హరికిరణ్ ను టార్గెట్ చేసి ఆ విధమైన వ్యాఖ్యలను ట్రోల్ చేస్తున్నట్లుగా తాము భావిస్తున్నామని తెలిపారు. ఈ వ్యవహారంలో అక్రమ ప్రమోషన్ తో వచ్చిన లచ్చిరెడ్డి ఎక్కువగా ట్రోల్ చేసి పెన్ డౌన్ చేస్తామని మాట్లాడటం విడురంగా ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాలుగు ఏళ్లు కనబడకుండా పోయిన లచ్చిరెడ్డి నేడు నీతి వాక్యాలు మాట్లాడడం సరికాదని, లచ్చిరెడ్డి నాలుగేళ్ల పాటు ప్రభుత్వం కన్నుగప్పి వేతనం పొందడం జరిగిందని విమర్శించారు. ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీస్తున్న లచ్చిరెడ్డికి నాలుగేళ్లపాటు మెడికల్ లీవ్ ఏ విధంగా మంజూరు అవుతుందని ప్రశ్నించారు. సమాచార హక్కు చట్టం ద్వారానే లచ్చిరెడ్డి అక్రమాలను, అక్రమ వేతనం పొందినట్లు, అక్రమంగా ప్రమోషన్ పొందినట్లు ఆధారాలు సేకరించి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. లచ్చిరెడ్డి అక్రమ పదోన్నతి వ్యవహారంలో ప్రభుత్వం స్పందించకపోతే హైకోర్టులో రిట్ వేయడం కూడా జరుగుతుందన్నారు. ఇదే సందర్భంలో లచ్చిరెడ్డి అక్రమాలకు పాల్పడినట్లుగా మేము నిరూపిస్తామని, లేదంటే బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.తహసీల్దారుగా పనిచేసినప్పటినుంచి నేటి వరకు లచ్చిరెడ్డి అక్రమాల చిట్టా తమ దగ్గర భద్రంగా ఉందని హెచ్చరించారు. హరికిరణ్ పై జరుగుతున్న కుట్రల వ్యవహారంలో ప్రభుత్వ స్పందించి విచారణ చేపట్టాలని, అదేవిధంగా లచ్చిరెడ్డి అక్రమాలపై కూడా ప్రభుత్వం విచారణ చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.
ఈకార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు గోటూరి రవీందర్ గౌడ్, వినోద్ సాగర్, దివాకర్ గౌడ్, యశ్వంత్, శేఖర్ గౌడ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రాథమిక హక్కులు వినియోగించుకోవాలి ప్రాథమిక విధులు పాటించాలి

**వనపర్తి టౌన్ సిటీ టైమ్స్ ఏప్రిల్ 13**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ తేదీ 14.04.2026 జయంతి సందర్భంగా జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలోని వెంకటేశ్వర ప్రైవేట్ ఐటిఐ కళాశాలలో రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు మరియు విధుల మీద అవగాహన సదస్సు జరిగింది . ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి విద్యార్థులకు ఆర్టికల్ (14), ఆర్టికల్ (19) మరియు ఆర్టికల్ (21) యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పుడు సుప్రీంకోర్టు లేదా హైకోర్టు ను ఆశ్రయించవచ్చు అని తెలిపారు. అదేవిధంగా ప్రాథమిక విధులను పాటించడం ప్రతి వ్యక్తి యొక్క బాధ్యత అని తెలిపారు. కార్యక్రమాలలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు, కళాశాల చైర్మన్ గంగాధర్, కళాశాల ప్రధానోపాధ్యాయులు జయప్రకాష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# వేతనాల్లో వివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్**

**కొత్తగూడెం , సిటీ టైమ్స్ ,**

కొత్తగూడెం సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికుల పని ప్రాంతాల వద్ద అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్ పాల్గొని ఆయన మాట్లాడుతూఅసంఘటిత కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలయ్యే వరకు పోరాటం కొనసాగించాలని, అంబేద్కర్ కలలుగన్న కార్మిక వర్గ సమానత్వం కోసం కార్మిక వర్గం ఐక్యంగా కృషి చేయాలని , కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కార్మికూలు అందరూ సమానంగా ఉండే రాజ్యాన్ని సాధించుకున్నప్పుడే అంబేద్కర్ కు అసలైన నివాళులు అని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు, అంబాల దుర్గమ్మ, పట్టణ నాయకులు నందిపాటి రమేష్ మున్సిపల్ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు వెంకటమ్మ, సంజీవ్, పాషా, గిడ్ల శ్యాం కుమార్, గూగులోత్ సక్రాం, భాస్కర్,రాణి ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# 50 సంవత్సరాలు నిండిన గొర్రెల పెంపకం దారులకు పెన్షన్ మంజూరు చేయాలి

**- 50 శాతం సబ్సిడీతో పాడి పశువులను అందజేయాలి...**
**- బీపీ మండల్ స్ఫూర్తి తో గొర్రెల కాపరుల సమస్యలను పరిష్కరించాలి...**
**- మాజీ గొర్రెల పెంపకం దారుల సంఘం డైరెక్టర్ నాగేంద్రం యాదవ్..**

**వనపర్తి బ్యూరో సిటీ టైమ్స్ ఏప్రిల్ 13**



యాదవుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన బిపి మండల్ ఆశయ సాధనకు ప్రభుత్వాలు కృషి చేయాలని గొర్రెల కాపరుల సంక్షేమానికి ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని వనపర్తి జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం డైరెక్టర్ నాగేంద్రం యాదవ్ పిలుపునిచ్చారు . రాష్ట్ర గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీపీ మండల్ 5వ వర్ధంతి సందర్భంగా మహబూబ్నగర్ పట్టణంలో సోమవారం జెండా ఆవిష్కరణ చేసి ఆయన పూలపటానికి నివాళులర్పించారు కోసం గొర్రెల కాపరుల సమక్షేమం కోసం గొర్రెలకు బీమా సదుపాయం కల్పించాలని ఎన్సీడీసీ రుణాలపై మాఫీ ఇవ్వాలని రెండో విడత గొర్రెల పథకం కింద రెండు లక్షల రూపాయలు బ్యాంకు లో జమ చేయాలని గొర్రెల మేకల మార్కెట్ యార్డ్ ప్రతి మండలానికి ఒకటి చేయాలని పశువార్ధక సబ్ సెంటర్లు మరియు ఉద్యోగస్తులను భర్తీ చేయాలని జిల్లాకు ఒక ఉత్పత్తి కేంద్రం మరియు పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని భూమిలేని గొర్రెల కాపరులకు 20 లక్షల ఎక్స్ గ్రేషియా కేటాయించాలని గొర్రెల కాపరులకు 50 సంవత్సరాలు దాటిన తర్వాత పింఛన్ చేయాలని ఎన్ ఎల్ ఎం స్కీమ్ మార్పులు చేర్పు చేయాలని పట్టణ ప్రాంతాల్లో 50% సబ్సిడీ కింద గేదెలను ఆవులను ఇవ్వాలని j నాగేంద్ర యాదవ్ మాజీ గొర్రెల కాపరుల సంఘం డైరెక్టర్ ప్రభుత్వాన్ని కోరడమైనది ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతయ్య యాదవ్ జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట నరసింహ యాదవ్ వనపర్తి జిల్లా మాజీ గొర్లకాపూర్ సంఘం చైర్మన్ పెండెం కురుమూర్తి యాదవ్ మాజీ ఎంపీటీసీ సుబ్బయ్య యాదవ్ కడకుంట్ల తిరుపతయ్య యాదవ్ మోజర్ల తిరుపతయ్య యాదవ్ మోజెర్ల ఉపసర్పంచ్ రాములు యాదవ్ గోపాల్ యాదవ్ జిల్లా గొర్రెల కాపరులు మరియు తదితరులు పాల్గొని బీపీ మండల్ కు నివాళులర్పించారు

# ప్రజాసేవే మా లక్ష్యం ప్రజావాణిలో ప్రజలతో నేరుగా సంభాషించిన డిసిఅర్బి డిఎస్పీ : ఏ, బాలాజీ



**- ప్రజావాణిలో పోలీసుల స్పందనకు న్యాయం...**
**- ఫిర్యాదుదారుల్లో విశ్వాసం -సంతృప్తి...**
**- సోమవారం ప్రజావాణిలో 06 ఫిర్యాదుల స్వీకరణ...**

**వనపర్తి,క్రైమ్ సిటీ టైమ్స్ ఏప్రిల్ 13**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం రోజు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 06 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను నేరుగా వనపర్తి డిసిఅర్బి డిఎస్పీ, బాలాజీ కి వినిపించారు.ప్రజల సమస్యలను నేరుగా విని, వాటికి తక్షణ పరిష్కారం చూపడమే పోలీసుశాఖ యొక్క ప్రధాన బాధ్యత.ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా ముందుకు తీసుకురావాలని ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును సున్నితంగా పరిశీలించి, సంబంధిత అధికారుల ద్వారా చట్టబద్ధంగా, వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. బాధితులకు న్యాయం జరిగే విధంగా పోలీసుశాఖ ఎల్లప్పుడూ అంకితభావంతో పని చేస్తుందని ప్రజలు పోలీసుశాఖపై నమ్మకం ఉంచి, సమస్యల పరిష్కారానికి ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి.ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే మా లక్ష్యమని డిఎస్పీ అన్నారు.
03 భూవివాదాలపై ఫిర్యాదులు
03 పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు




సిటీటైమ్స్
www.citytimesnews.com
GENERAL NEWS
epaper.citytimesdaily.com



### జ్ఞానమాల ర్యాలీతో ప్రాంతంలో

# చైతన్యం విస్తరణ

- లోత్‌కుంటలో 162వ జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహణ..
- డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు, ర్యాలీ నిర్వహణ..
- నూతన కార్యాలయ ప్రారంభోత్సవం వరకు భారీ ర్యాలీ.. ముఖ్య అతిథిగా జ్ఞానప్రకాశ్ హాజర

**లోత్‌కుంట, ఏప్రిల్ 13 (సిటీ టైమ్స్):**

లోత్‌కుంటలో డా. బి.ఆర్. అంబేద్కర్ మిషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆధ్వర్యంలో 162వ వారపు జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వారసత్వం, సామాజిక న్యాయం, సమానత్వంపై నాయకులు ప్రేరణాత్మక ప్రసంగాలు చేశారు. అనంతరం విగ్రహం నుంచి నూతన కార్యాలయ ప్రారంభోత్సవం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జ్ఞానప్రకాశ్ (ఐఆర్ఎస్ రిటైర్డ్ అదనపు ఆదాయపు పన్ను కమిషనర్) మాట్లాడుతూ భారత దళిత ఉద్యమ పితామహుడు భాగ్యరెడ్డి వర్మ అంబేద్కర్ సేవలను స్మరించి, విద్య ద్వారానే సమాజంలో సమానత్వం సాధ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రిసోర్స్ సెంటర్‌లో బాల బాలికలకు ఉచిత కంప్యూటర్ టైపింగ్ శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ప్రతి ఆదివారం పోటీ పరీక్షల కోసం ప్రత్యేక కోచింగ్ తరగతులు నిర్వహించి యువతను సాధికారత దిశగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అనేక మంది అంబేద్కర్ భావజాల కార్యకర్తలు పాల్గొని, సామాజిక, ఆర్థిక, విద్యా రాజకీయ సాధికారత కోసం కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు అనంతరాజ్, రమేష్ కమల, లక్ష్మి, టి. మధుకర్, జి. నవీన్ కుమార్, బి. వినోద్, పురం కన్నయ్య, ఎస్. శివశంకర్, ఎస్. మల్లేష్, వై. మల్లేష్, డా. మురళి, ఎం. నరేందర్, డా. నవీన్ రాజ్, కె.ఎం. సురేష్, కె.జి. రవి, సి. సురేష్ (డెల్లీ), ఎల్. నరేందర్, కె.ఎస్. దీపక్, శ్రీనివాస్, చార్లిన్ రాజ్, మగేదర్, డా. ఉదయ్ కిరణ్, లయన్ విజయ్ కుమార్, డి. సురేష్, ఎల్. మహేందర్, భీమ్ రావు, మనోజ్, కె.ఆర్. శివలింగం తదితరులు పాల్గొన్నారు. అదనంగా, పెద్ద సంఖ్యలో అంబేద్కర్ భావజాల కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.









# సింగరేణి పరిరక్షణకై 28న చలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి

- పోరాటాలకు ఆకర్షితులైన పలువురు సిఐటియు లో చేరిక
- మంద నరసింహారావు

కొత్తగూడెం , సిటీ టైమ్స్ ,

కొత్తగూడెం సింగరేణి మెయిన్ వర్క్ షాప్ నందు బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన పిట్ మీటింగ్ లో సింగరేణి కాలనీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మందా నరసింహారావు పాల్గొని ఆయన మాట్లాడుతూ సింగరేణిలో రాజకీయ జోక్యమును తగ్గించాలని , సింగరేణి రక్షణ కొరకు 28న విద్యుత్ సౌదా , సెక్రటేరియట్ ముట్టడి ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సింగరేణి సంస్థను ఆర్థిక ఇబ్బందుల నుంచి రక్షించేందుకు కార్మికులందరూ కదిలి రావాలని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం పలువురు పోరాటాలకు ఆకర్షితులై సిఐటియులో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వై. వెంకటేశ్వరరావు, గాజుల రాజారావు, గడల నరసింహారావు, అప్పారావు, సిఐటియు జిల్లా నాయకులు భూక్య రమేష్ , టౌన్ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.






### మాజీ రాజ్యసభ సభ్యులు..

# మాజీ ఎమ్మెల్యే ను కలిసిన పోలాడి!





- కరీంనగర్ గర్జన సదస్సుపై ఇరువురితో చర్చించిన రైతు నేత

**హుజురాబాద్ ఏప్రిల్ 14 సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి**

కరీంనగర్ నడిబొడ్డున ఏప్రిల్ 28వ తేదీ మంగళవారం రోజున రైతు మహా గర్జన సమరభేరి సదస్సు గురించి మాజీ రాజ్యసభ సభ్యులు.. మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీకాంతరావు.. హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ ను హనుమకొండ హంటర్ రోడ్డు లోని వారి నివాసంలో సోమవారం కలిసి సదస్సుకు సంబంధించిన విషయాలు పై చర్చించినట్లు రైతు ప్రజాసంఘాలు జేఏసీ జాతీయ అధ్యక్షులు రామారావు తెలిపారు. ఈ సందర్భంగా కెప్టెన్ లక్ష్మీకాంతరావు.. సతీష్ బాబులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వమైన... దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినను అన్నదాతల విషయంలో ఉదాసీనత ప్రదర్శించవద్దని... అన్నదాతలు సంతోషంగా లేకపోతే దేశం రాష్ట్రాలు సుభిక్షంగా ఉండవని.. నిత్యం అనేక సమస్యలు ఎదురవుతాయని... ప్రజల కష్టాలు రోజురోజుకు అధికమవుతాయని.. అందువల్ల అన్నదాతల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సీరియస్గా తీసుకొని సత్వర పరిష్కరించడానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 28వ తేదీన కరీంనగర్ గడ్డపై జరుగుతున్న రైతు గర్జన సదస్సుకు అన్నదాతల స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చి సదస్సును విజయవంత చేయాలని.. తాము కూడా ఈ సదస్సుకు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు లక్ష్మీకాంతరావు.. సతీష్ బాబులు జాతీయ రైతు నేత పోలాడి రామారావుకు హామీ ఇచ్చారు

### జీవితంలో ఉన్నతంగా రాణించాలంటే

# చదువు ఒక్కటే మార్గం

- మంచి భవిష్యత్తు కోసం కష్టపడి చదవండి
- విద్యార్థులకు ఏసీపీ మాధవి విజ్ఞప్తి

**హుజురాబాద్ ఏప్రిల్ 14 సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి**



ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా టాపర్స్ కు కళాశాలలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ ఏసిపి మాధవి గారు రావడం జరిగింది. కళాశాల టాపర్స్ అయిన బి శ్రావణి ఎంపీసీ సెకండ్ ఇయర్ 973/1000, మేరీ ఏంజెల్ ఎంపీసీ ఫస్టియర్ 457/470, జానకిరామ్ బైపిసి సెకండియర్ 867/1000, అను శ్రీ సీఈసీ సెకండియర్ 842/1000, అఖిల హెచ్ఈసి సెకండియర్ 644/1000, ఈ కావేరి సిటీ సెకండియర్ ఒకేషనల్ 897/100, టీ చరణ్ కుమార్ ఇటీ సెకండియర్ 855/1000, శ్రీకాంత్ రెడ్డి ఈ& సీటి సెకండియర్ 746/1000, సాదియా కౌసర్ బైపీసీ ఫస్ట్ ఇయర్ 382/440, సౌమ్య సౌమ్య సిఇసి ఫస్టియర్ 420/500, సాయి తేజ ఈ ఎన్ సి టి ఫస్ట్ ఇయర్ 453/500, సాయి చరణ్ ఈ టి ఫస్ట్ యియర్ 401/500, సాత్విక్ సిటీ ఫస్ట్ ఇయర్ 399/500 విద్యార్థులను మరియు తల్లిదండ్రులనుశాలువా మరియు బొకేతో సన్మానించడం జరిగింది. విద్యార్థులందరికీ ఏసీపి మాధవి మేడం గారు పెన్నులు బహుకరించడం జరిగింది. ఏసీపి గారు మాట్లాడుతూ టాపర్స్ లలో ఎక్కువగా బాలికలు ఉండడం చాలా సంతోషకరమని భవిష్యత్తులో మరింత కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని వాటిని సాధించడానికి ప్రయత్నించాలన్నారు. రాబోయే పోటీ పరీక్షలలో NEET,IIT,EAPCET ల యందు పట్టుదలతో ప్రయత్నించి మంచి ఫలితాలు తెచ్చి కళాశాలకు మంచి పేరు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి ఆంజనేయ రావు గారు, అధ్యాపకులు పి ప్రసాద్, బండి రాజశేఖర్, సురేష్, శైలజ, చరణ్, వెంకటరమణ, విజేందర్ రెడ్డి, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాణాసంచా కాల్చి , మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.విద్యాసంస్థలలో నేడు అన్ని రకాల వసతులను ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని.. గ్రామీణ ప్రాంతాల నుండి.. నిరుపేద కుటుంబాల నుండి ప్రభుత్వ కళాశాలలో... ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలంటే.. మీ తల్లిదండ్రుల కష్టాలకు ఇక ఫుల్ స్టాప్ పడాలంటే మీరు ఇష్టంగా.. పట్టుదలతో చదువుకోవడం ఒక్కటే మార్గమని హుజూరాబాద్ ఏసిపి... డైనమిక్ పోలీస్ ఆఫీసర్ గా గుర్తింపు పొందిన మాధవి పిలుపునిచ్చారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రైవేట్ రంగంలో.. సాఫ్ట్ వేర్ రంగంలో గాని అనేక ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని.. మంచి మంచి జీతాలు పొందే అవకాశం ఉంటుందని.. అందువల్ల ఒక టార్గెట్ ను పెట్టుకుని దానిని చేరుకోవడానికి... అనుకున్న లక్ష్యాలను అధిగమించడానికి సులువైన ఏకైక మార్గం చదువు ఒక్కటేనన్న నగ్న సత్యాన్ని విద్యార్థులు గుర్తుంచుకోవాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తెలుగుతోపాటు ఇంగ్లీష్ పై మంచి పట్టు సాధించాలని.. మీరు ఎన్నుకున్న సబ్జెక్టులలో మంచి స్కోర్లు సాధించాలని.. డిక్షనరీలను.. పత్రికలను ప్రతిరోజు చదివే అలవాటు చేసుకోవాలని... తద్వారా జనరల్ నాలెడ్జ్ సమ కూరుతుందని ఎసిపి మాధవి సూచించారు.



# కుషాయిగూడ కోర్టు పరిధి విస్తరణకు విజ్ఞప్తి

- జవహర్‌నగర్, అల్వాల్ పోలీస్ స్టేషన్‌లను కుషాయిగూడ కోర్టు పరిధిలోకి చేర్చాలని డిమాండ్..
- టి. రత్తయ్య నేతృత్వంలో పోర్ట్‌ఫోలియో జడ్జి కె. లక్ష్మణ్‌కు వినతిపత్రం..
- మేడ్చల్ కోర్టుకు దూర ప్రయాణం వల్ల ప్రజలకు ఇబ్బందులు..
- కుషాయిగూడ కోర్టు పరిధి విస్తరణకు విజ్ఞప్తి..
- కుషాయిగూడ కోర్టు సమీపంలో ఉండటంతో సౌకర్యం కలుగుతుందని అభిప్రాయం..
- 2 ఎకరాల భూమి, ఖాళీ పోస్టుల భర్తీ, కొత్త కోర్టు భవనం అంశాలు ప్రస్తావన..



**కుషాయిగూడ, ఏప్రిల్ 13 (సిటీ టైమ్స్):**

కుషాయిగూడ కోర్టు పరిధిలోకి జవహర్‌నగర్, అల్వాల్ పోలీస్ స్టేషన్‌లను చేర్చాలని మల్కాజిగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి. రత్తయ్య పోర్ట్‌ఫోలియో జడ్జి కె. లక్ష్మణ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. సోమవారం జరిగిన ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు పలు న్యాయ సంబంధిత సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం జవహర్‌నగర్, అల్వాల్ ప్రాంతాలకు సంబంధించిన కేసుల కోసం మేడ్చల్ కోర్టుకు వెళ్లాల్సి రావడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జవహర్‌నగర్ నుంచి మేడ్చల్ దూరం సుమారు 19.1 కి.మీ, అల్వాల్ నుంచి 12.9 కి.మీ ఉండటంతో ప్రయాణ భారం పెరుగుతోందని తెలిపారు. అయితే కుషాయిగూడ కోర్టు ఈ ప్రాంతాలకు సమీపంలో ఉండటం వల్ల ఈ రెండు పోలీస్ స్టేషన్‌లను కుషాయిగూడ పరిధిలోకి చేర్చితే ప్రజలకు సౌకర్యం కలుగుతుందని వివరించారు. అలాగే కోర్టు అవసరాల కోసం రెండు ఎకరాల భూమి మార్పిడి, ఖాళీ న్యాయమూర్తుల పోస్టుల భర్తీ, నేరెడ్‌మేట్‌లో కొత్త కోర్టు భవనం నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరారు. కుషాయిగూడ కోర్టులో తగిన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, ఈ సమస్యల పరిష్కారంపై ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు హరికృష్ణ, మహిళా ఉపాధ్యక్షురాలు ప్రసన్న, సంయుక్త కార్యదర్శి రవి శంకర్, మహిళా సంయుక్త కార్యదర్శి జలజ, కోశాధికారి పుణ్యరాజు, లైబ్రరీ సెక్రటరీ సాయినాథ్ గౌడ్, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ పవన్ కుమార్ బిఎన్, లేడీ రిప్రెజెంటేటివ్ సుజాత, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నవనీత, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు బద్రీనాథ్, రాకేష్ ఎన్, నరేందర్, నరేష్, శోభా రాణి, విమల తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ పై ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు గ్రామ సభ పెట్టండి





- డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసే ప్రదేశం లో ఉన్న ఐలోని దేవాలయం లో పట్నాలు కార్యక్రమం లో అందరూ పాల్గొనాలి
- డంపింగ్ యార్డ్ ఏర్పాటు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించం
- అఖిలపక్షంతో భారీ ఆందోళనలు చేపడతాం
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హుజూరాబాద్ ఏప్రిల్ 14**
**సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి**

హుజురాబాద్ పట్టణంలో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరాహార దీక్ష 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా దీక్షలో హుజురాబాద్ క్లబ్ సభ్యులు పాల్గొనగా, వారికి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ప్రజలు 22 రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ కోసం సుమారు 500 ఎకరాల భూమి సేకరించినట్లు సమాచారం ఉందని, వెంటనే ఈ ప్రాంతం నుంచి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సుడా చైర్మన్ హుజురాబాద్ ప్రజలు డంపింగ్ యార్డ్ కావాలని కోరుకుంటున్నారని చెబుతున్నారని, నిజంగా ప్రజలు కోరుకుంటున్నారో లేదో తెలుసుకోవాలంటే గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయం తెలుసుకోవాలని అన్నారు. గ్రామ సభలో ప్రజలే వాస్తవ పరిస్థితిని వెల్లడిస్తారని, ప్రజలే మీకు బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోకపోతే jAC ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ వల్ల 9 మండలాల ప్రజల ఆరోగ్యం, పర్యావరణంపై తీవ్ర ప్రభావం ఉంటుందని పేర్కొంటూ, ఆ మండలాల ప్రజలందరినీ ఏకం చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. అఖిలపక్షం ఏర్పాటు అనంతరం లక్ష మందితో భారీ ధర్నా నిర్వహిస్తామని, ఈ ప్రాంతం నుంచి డంపింగ్ యార్డ్ తొలగించే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. మా ప్రభుత్వం లేదా మా పాలక వర్గం ఉన్నప్పుడు ఈ ప్రతిపాదనకు అంగీకరించి సంతకం చేసినట్టు నిరూపిస్తే దేనికి ఇన సిద్ధం అని సవాల్ విసిరారు. లేనిపక్షంలో తమ పై ఆరోపణలు చేస్తున్న వారు తమ పదవులకు రాజీనామా చేసి హుజురాబాద్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు.

ఈనెల 19న డంపింగ్ యార్డ్ ప్రాంతంలో నిర్వహించనున్న మల్లన్న పట్నాలు కార్యక్రమానికి ప్రజలు భారీ ఎత్తున పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఫిర్యాదు చేసిన రిపోర్టర్లను బెదిరిస్తున్న బిల్డర్స్

- బిల్డర్స్ అసోసియేషన్ పేరుతో అక్రమ నిర్మాణాలు..
- జిహెచ్ఎంసి చట్టాలను ఉల్లంఘిస్తూ అనుమతులు..
- ఆర్థిక బలం ఆధారంగా అధికారులను తప్పుదోవ..
- ఫిర్యాదు చేసిన రిపోర్టర్లను బెదిరించడం, తప్పుడు కేసులు..
- దళిత చైతన్య సంఘం డీసీపీకి లిఖిత పూర్వక ఫిర్యాదు..
- ఆర్ట్స్ కాలేజ్ రైల్వే స్టేషన్ సమీపంలో భారీ అక్రమ నిర్మాణం..



**సికింద్రాబాద్, ఏప్రిల్ 13 (సిటీ టైమ్స్):**

సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ పేరుతో కొంతమంది నిర్మాణదారులు జిహెచ్ఎంసి చట్టాలను ఉల్లంఘిస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతూ, అధికారులను తప్పుదోవ పట్టించి, ఫిర్యాదు చేసిన వారిని బెదిరిస్తున్నారని దళిత చైతన్య సంఘం డీసీపీ రక్షితమూర్తికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. సంఘం అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ వివరించిన ప్రకారం ఆర్ట్స్ కాలేజ్ రైల్వే స్టేషన్ సమీపంలో జీ ప్లస్ టూ అనుమతి తీసుకుని అదనంగా భారీ సెల్లార్ తవ్వి, మూడు అంతస్తులు అక్రమంగా నిర్మించి ఫంక్షన్ హాల్‌గా మార్చారని, పలుమార్లు జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేసినా నిర్మాణదారుడు పట్టించుకోలేదని తెలిపారు. బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు అందరూ ఇలాంటి అక్రమ నిర్మాణాలు చేస్తూ, రిపోర్టర్లు లేదా ఫిర్యాదు చేసిన వారిని బెదిరించడం, తప్పుడు కేసులు పెట్టడం, భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ చర్యల వల్ల ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం నష్టమవుతోందని, ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడుతోందని సంఘం పేర్కొంది. అక్రమ నిర్మాణాలు పెరగడం వల్ల రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు, డ్రైనేజ్ వ్యవస్థలపై ఒత్తిడి, పర్యావరణానికి నష్టం, ప్రజల జీవన ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం పడుతోందని వారు వివరించారు. దీనిపై డీసీపీ స్పందిస్తూ, జిహెచ్ఎంసి అధికారుల నుండి అనుమతుల వివరాలు సేకరించి ప్రస్తుత నిర్మాణాల పరిస్థితి తెలుసుకొని, తప్పుడు ఫిర్యాదులు చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దళిత చైతన్య సంఘం డిమాండ్ చేస్తూ, బిల్డర్స్ అసోసియేషన్ సభ్యుల పూర్తి వివరాలు సేకరించి, వారు తీసుకున్న అనుమతులు, నిర్మాణాల వాస్తవ పరిస్థితి, ప్రభుత్వ ఆదాయానికి కలిగిన నష్టం అన్నింటిపై సమగ్ర విచారణ జరిపి, అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరింది.




# పెద్దమందడిలో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు ఉత్సాహంగా సాగిన క్రికెట్ టోర్నమెంట్

**పెద్దమందడి సిటీ టైమ్స్ ఏప్రిల్ 13**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని, అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ పెద్దమందడి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ అత్యంత ఘనంగా ముగిసింది. క్రీడా స్ఫూర్తితో సాగిన ఈ పోటీలు గ్రామస్తులను, యువతను విశేషంగా ఆకట్టుకున్నాయి

విన్నర్: ఈ టోర్నమెంట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన తాడిపర్తి టీమ్ ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది.

రన్నర్: హోరాహోరీగా తలపడిన పెద్దమందడి పవన్ 11 టీమ్ రన్నరప్‌గా నిలిచింది.

విజేతలకు సర్పంచ్ సూర్య గంగమ్మ రవి, విజేతలకు ట్రోఫీని మరియు ₹40,116/ నగదు బహుమతిని అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన జట్టుకు ఉప సర్పంచ్ బోయిని ఉషన్న యాదవ్ ₹25,116/ నగదు బహుమతిని అందజేశారు . ఈ టోర్నమెంట్‌కు ట్రోఫీ దాతగా బత్తుల జ్యోతి భాయి వ్యవహరించారు.

ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ కొమ్ము వెంకటస్వామి మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయ సాధనలో యువత భాగస్వాములు కావాలని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఐక్యమత్యాన్ని పెంచుతాయని కొనియాడారు. టోర్నమెంట్‌ను విజయవంతం చేసిన అంబేడ్కర్ యూత్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ముగింపు వేడుకలో బాబాసాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతి ఏటా అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను ఐక్యం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొమ్ము నాగరాజు (డీలర్), వార్డ్ మెంబర్లు కొమ్ము విష్ణు, కొమ్ము సత్యనారాయణ, మరియు కొమ్ము శివ కృష్ణ, R. నాగరాజులతో పాటు అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేడ్కర్ ఆశయాల సాధనకు యువత ఇలాగే ఐక్యంగా ముందుకు సాగాలని నిర్వాహకులు కోరారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రాజ్యాంగం భారతదేశానికి దిక్సూచి

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**హుజూరాబాద్ ఏప్రిల్ 14**
**సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి**

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ రూపకర్తగా రూపొందించిన రాజ్యాంగం దేశానికి దిక్సూచి అయిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. భారత రత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి 135 వ ఉత్సవాలను పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు హుజురాబాద్ లో అంబేద్కర్ విగ్రహా శుద్ధి చేపట్టి, విగ్రహం వద్ద దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు. భారత దేశాన్ని లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యాంగ తీర్చిదిద్దేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యచరణ మహోన్నతమైనదన్నారు. ముఖ్యంగా ప్రతి దేశానికి దానికి చట్టాలను రూపొందించిన నాయకులు ఉంటారు కానీ ఆ చట్టాలకు ఎవరు అర్హులు అనే భావనకి రూపమిచ్చిన నాయకులు తక్కువ ఉంటారని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అటువంటి నాయకుల్లో ఒకరిని అన్నారు. సాధారణమైన వ్యక్తిగత కష్టాలను ఎదురుకొని అంబేద్కర్ రాజ్యాంగానికి ప్రధాన రూపకర్త అయ్యారన్నారు. ముఖ్యంగా అంబేద్కర్ తన జీవితమంతా సమానత్వంతో కూడిన చట్టపరమైన, నైతిక నిర్మాణాన్ని నిర్మించడంలో గడిపారని తెలిపారు. అంబేద్కర్ దర్శనికత మూలంగానే రాజ్యాంగబద్ధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బి సాధ్యమైందన్నారు. బాబా సాహెబ్ చూపిన మార్గం లోనే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఆ దిశలోనేబిసబ్బండ వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వేడుకలు కేవలం ఒక స్మరణ పండుగ మాత్రమే కాదని, ఇది దేశానికి ఒక మైలురాయి లాంటిదన్నారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు జిల్లప్రదనాకార్యదర్శి మాడవెంకటరెడ్డి గంగిశెట్టిప్రభాకర్ గంగిశెట్టిరాజు పైళ్ళవెంకట్రెడ్డి నరాలరాజశేఖర్ తిప్పబతినిరాజు గంటసంపత్ యాంసానిశశిధర్ సబ్బని రమేష్ బోరగాలసారయ్య కౌన్సిలర్లు పంజాల మనోజ్ తూర్పాటిలక్ష్మీదుర్గ పడారీ సుమలత బోడిగే రాధ సుమన్ మంచికట్లమురళి కురిమిల్ల శ్రీధర్ ఇల్లందులప్రణీత్ కొలిపాక శ్రీనివాస్ కొలుగూరిఅనిల్ శిరీష కొలిపాకవెంకటేష్ ఎర్రశ్రీదర్ గొట్టేరవీందర్ గుర్రంసంతోష్ కోడిమ్యాలపవన్ యాటరాజేష్ రాపాకరాజు అయితసందీప్ క్యాసవెంకటేష్ నీలం రవీందర్ డోరిఐలయ్య తిప్పపతిని రాజేందర్ మొలుగూరీనాగేష్ మోతే మోహన్ తూర్పాటిరామచంద్రం మహారాజరాజు అక్కినేపల్లిరమేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## ఇంటర్మీడియట్ ఫలితాలలో వనపర్తి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రభంజనం

**వనపర్తి టౌన్ సిటీ టైమ్స్ ఏప్రిల్ 13**



ఆదివారం రోజు విడుదలైన ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినీలు మంచి ఫలితాలను సాధించడం సంతోషించదగ్గ విషయమని కళాశాల ప్రిన్సిపాల్ పి. ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. ప్రథమ ద్వితీయ సంవత్సరాలలో ఘనమైన ఫలితాలను సాధించినందుకు విద్యార్థినీలకు వారి తల్లి దండ్రులకు, అందుకు కృషిచేసిన అధ్యాపక బృందమునకు శుభాకాంక్షలు తెలిపారు. మా కళాశాల విద్యార్థినిలు సెకండియర్ సైన్స్ లో అత్యధిక మార్కులు సాధించిన కళాశాల విద్యార్థినిలు అయేషా 981, అస్మా బేగం 937,సానియా బేగం 937, మహేశ్వరి 955, హారిక 947,ఐశ్వర్య 919, లావణ్య 912,ఆర్ట్స్ లో ఎన్. అమూల్య 967, భాను శ్రీ 930, సోమేశ్వరి 930, యాదమ్మ 915,శివాని 905, హెచ్ ఈసి లో రాజేశ్వరి 765, అలాగే మొదటి సంవత్సరం సైన్స్ విభాగంలో ప్రశాంతి 455, సహస్ర 450, సాయిశ్రీ 419,వి. రాధ 427, ఆర్ట్స్ లో భార్గవి 414,హర్షవర్ధిని 406, నందిని 405,హెచ్ ఈసి లో సంధ్య 379, అలాగే ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం విభాగంలో ఎం చందన 952, పావని 927, శృతి 956, పల్లవి 936, గాయత్రి 926, ఫస్ట్ ఇయర్ లో శిరీష 484, పూజిత 459, అఖిల 453, అర్చన 444, గ్రేసీ కుమారి 435, సింధు 432 అత్యధిక మార్కులు సాధించారు.




## ఏ పార్టీతో పొత్తు పెట్టుకోం

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

పొత్తులపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించడాన్ని పురస్కరించుకుని నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. ఖానాపూర్‌లో బీఆర్ఎస్‌తో జరిగిన పొత్తు స్థానిక నాయకుల మధ్య మాత్రమే జరిగిందని.. పార్టీ స్థాయిలో కాదని వివరించారు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, పోలీసుల బలంతో గుండాయిజం చేసినా ప్రజలు బీజేపీకి మద్దతు ఇచ్చి పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ అధికారబలం ఖానాపూర్‌లో పనిచేయలేదని ఆయన పేర్కొన్నారు.

**సీఎం రేవంత్ వ్యాఖ్యలు బాధాకరం...**

తలసరి ఆదాయం ఉంటేనే అసెంబ్లీ సీట్లు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని రాంచందర్ రావు విమర్శించారు. ఈ వ్యాఖ్యలు పేదవారిని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని అణచివేయాలనే ఉద్దేశంతో చేసినట్లుగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ మహిళల హక్కుల గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ఏప్రిల్ 16న మహిళా రిజర్వేషన్ కోసం ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టనుందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు వెల్లడించారు.



# అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో జాగృతి విద్యార్థులకు ఘన సన్మానం

**- బై పి సి లో 1000 మార్కులకు గాను 994 మార్కులు సాధించిన హెచ్ అనుష్ట ...**

**వనపర్తి బ్యూరో సిటీ టైమ్స్ ఏప్రిల్ 13**



అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జాగృతి జూనియర్ కళాశాల విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఆదివారం విడుదలైన ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం ఫలితాలలో జాగృతి కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులతో మరొకసారి ప్రభంజనం సృష్టించారు . ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో హెచ్ అనుష్ట 1000 మార్కులకు 992, త్యాగరాజు 992, బి .ఇందు గాను 994, ఎన్ . అర్చన 993, ఎంపీసీ విభాగంలో కె.అపూర్వ 1000 మార్కులకు గాను 901, పి లావణ్య 990, ఎం ఈ సి లో యశ్వంత్ 965, సిఈసి లో ఎం . శ్రీలత 954 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకులతో విజయ డంకా మోగించారు. మొదటి సంవత్సరం బైపీసీ లో ఉజ్మా హజారా 440 మార్కులకు గాను 438 రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ మార్కులను సాధించి మరొకసారి వనపర్తి జిల్లాలో సత్తాను చాటారు అదేవిధంగా ఎం . హరీష్ 437, ఎస్ .స్వప్న 437, ఎం . అశ్విని 435, ఎంపీసీ లో 470 మార్కులకు గాను కె .హేమలత 486, ఎస్ . గాయత్రి 466, ఎ . సాయి చరణ్ తేజ 465 రాష్ట్రస్థాయి ర్యాంకులు సాదించి ప్రభంజనం సృష్టించారు. ఎం ఈ సి విభాగంలో శ్రావణ్ కుమార్ 460, 1 సిఈసి లో డి .ప్రణిత 491 మరియు వి . శ్రావణి 482 మార్కులతో ఉమ్మడి జిల్లా టాపర్లు గా నిలిచారని తెలియజేయుటకు ఎంతో సంతోషిస్తున్నామని కళాశాల యాజమాన్యం తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ అంబటి వినేష్ కుమార్ , యజమాన్య సభ్యులు భాస్కర్ , శ్యామ్ కుమార్ , సత్యనారాయణ బొకె, శాలువలతో సత్కరించి మెమెంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో కార్పొరేట్ స్థాయి మార్కులతో, స్టేట్ ర్యాంకులను మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మొదటి ర్యాంకులను సాధిస్తూ ఉమ్మడి జిల్లాలో సంచలనాలు సృష్టిస్తున్న ఏకైక కళాశాల జాగృతి కళాశాల అని తెలియచేయుటకు ఎంతో సంతోషిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో యజమాన్య సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

# పిఆర్సీ వెంటనే ప్రకటించాలి

**- పెండింగ్ బిల్లులు చెల్లించాలి,**

**- విద్యా కమిషన్ రిపోర్టును సమీక్షించాలి.**

**- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి**

**కొత్తగూడెం , సిటీ టైమ్స్ ,**



కొత్తగూడెం పట్టణంలో గల టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయం టీచర్స్ భవన్ లో టీఎస్ యుటిఎఫ్ ఆవిర్భావ ఉద్యమ పతాకం ను రాష్ట్ర అధ్యక్షులు చావా రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ విద్యా రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు ,విద్యా కమిషన్ రిపోర్టు అనుకూల ప్రతికూల అంశాలు అంశంపై సెమినార్ ను జిల్లా అధ్యక్షులు బి మురళీమోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చావ రవి మాట్లాడుతూ సాధారణ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, సరిపడా ఉపాధ్యాయులను నియమించి, తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా పాఠశాలలను తీర్చిదిద్ది ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో విశ్వాసం కలిగించకపోగా కొద్ది మంది ఎంపిక చేసిన విద్యార్థులకు కార్పొరేట్ తరహా ఖరీదైన విద్యను అందించి, గొప్పగా ప్రచారం చేసుకోవడానికే పరిమితమవుతున్నారు. విచ్చలవిడిగా విస్తరిస్తున్న ప్రైవేటు విద్యా వ్యాపారాన్ని నియంత్రించకపోగా ప్రజా ప్రతినిధులే ప్రైవేటు విద్యా సంస్థల అధిపతులుగా , విద్యా సంస్థల అధిపతులే ప్రజా ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారు. పాలకులే ప్రైవేటు విద్యా సంస్థలకు ప్రచారకర్తలుగా వ్యవహరిస్తున్నారని , ఉద్యోగులకు పిఆర్సి వెంటనే ప్రకటించాలని , పెండింగ్ బిల్లులు చెల్లించాలని , విద్యా కమిషన్ రిపోర్టును సమీక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కార్యదర్శి బి. రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు రాజయ్య, జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు , (ఎస్. వి) ,రాష్ట్ర కమిటీ సభ్యులు కిషోర్ సింగ్, జిల్లా కార్యదర్శిలు హథీరాం, ఎస్ కే యాకుబ్ పాషా, పద్మారాణి, తావూరియా, జయరాజు, వివిధ మండలాల బాధ్యులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

# జిల్లా లో న్యాయ వ్యవస్థ పరిరక్షణకు ప్రధాన న్యాయమూర్తి ఎం అర్ సునీతా ఎంతో అంకిత భావంతో కృషి చేశారు







**- జిల్లా ప్రధాన న్యాయస్థానం మంజూరు కోసం న్యాయమూర్తి చేసిన కృషి వెలకట్టలేనిది...**

**- బదిలీ సన్మాన సభలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి...**

**వనపర్తి బ్యూరో సిటీ టైమ్స్ ఏప్రిల్ 13**

జిల్లాలో న్యాయవ్యవస్థ పరిరక్షణ కోసం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత ఎంతో అంకితభావంతో పనిచేశారని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొనియాడారు. సోమవారం జిల్లా న్యాయస్థానం ఆవరణలో బదిలీపై వెళ్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత కు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు. బదిలీపై వెళ్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసి ఇంకా ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఆమె న్యాయ పరిరక్షణలో ఎంతో అంకితభావంతో పనిచేసినట్లు కలెక్టర్ కొనియాడారు. సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సేవలను కొనియాడారు. జిల్లాలో నూతన న్యాయస్థానం ఏర్పాటు కోసం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంత కృషి చేశారని, ఆమె విజ్ఞప్తి మేరకు స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే నూతన భవనం నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు.సమావేశంలో జిల్లా న్యాయ సేవల విభాగం కార్యదర్శి రజిని, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీలత, బార్అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, ఆత్మకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీకే రాములు, న్యాయవాదులు గోపాల్ రెడ్డి, శ్రీనివాస చారి, వెంకట్ రాములు, ఉత్తరయ్య, ఇతర న్యాయవిభాగం అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మీ ప్రభుత్వం రైతుల కోసమా?

# దళారుల కోసమా?

**సిద్దిపేట, సిటీ టైమ్స్**

కరెంటు ఇవ్వరు, రైతుబంధు వేయరు, బోనస్ ఇవ్వరు, పండిన పంటను మద్దతు ధరకు కొనరు.. మీ ప్రభుత్వం రైతుల కోసమా? లేక కాంట్రాక్టర్లు, దళారుల కోసమా? అని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి జొన్నలు, సన్ ఫ్లవర్, వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట రైతు సేవా కేంద్రంలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు సందర్శించారు. కోటా అయిపోయిందంటూ కొనుగోళ్లు నిలిపివేయడంతో వారం రోజులుగా అక్కడే పడిగాపులు కాస్తున్న రైతుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎందుకు కొనుగోలు చేయడం లేదని అధికారులను నిలదీశారు. హరీశ్ రావు వెంట సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... ఏటిగడ్డ సంఘం తదితర గ్రామాల రైతులు తమ శనగలు కొనడం లేదని మా దృష్టికి తీసుకురావడంతో, ఇక్కడి డీసీఎంఎస్ సెంటర్ కు వచ్చామని తెలిపారు. రైతులను, నిర్వాహకులను అడిగితే కోటా అయిపోయిందని చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతులకు విత్తనాలు, ఎరువులు ఇవ్వలేకపోతోందిన తెలిపారు. సకాలంలో రైతుబంధు ఇవ్వకపోగా.. కనీసం పండిన పంటను మద్దతు ధరకు కొనే పరిస్థితిలో కూడా లేదని. ఇది ముమ్మాటికీ రైతు వ్యతిరేక ప్రభుత్వమని మండిపడ్డారు.

ముఖ్యమంత్రి, మంత్రులు గల్లీకి తక్కువ.. ఢిల్లీకి ఎక్కువ అన్నట్లుగా తయారయ్యారని హరీశ్‌రావు విమర్శించారు. గాలి మోటార్లలో తిరుగుతూ కేరళ, ఢిల్లీ పర్యటనల్లో ఉన్న బిజీలో వారికి రైతుల కష్టాలు పట్టడం లేదని విమర్శించారు. భూమి మీద తిరుగుడు తక్కువైపోయి గాలి మోటార్ల తిరుగుడు ఎక్కువైపోయిందన్నారు. సదాశివపేటలో కొత్తగా శనగలు కొనకపోగా, ఇప్పటికే కొన్న శనగలను కూడా బిల్లులు కావడం లేదని బస్తాలు ఖాళీ చేసి రైతులకే వెనక్కి ఇచ్చేస్తున్నారని మండిపడ్డారు. వారం రోజుల నుంచి పడిగాపులు కాస్తున్నామని మొగలయ్య లాంటి రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని సూచించారు.

మార్కెటింగ్ శాఖ మంత్రి, సివిల్ సప్లైస్ మంత్రి, ముఖ్యమంత్రి ఎక్కడికి పోయారని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంకా 60 వేల క్వింటాళ్ల శనగలు రైతుల దగ్గర ఉన్నాయి. వెంటనే రూ. 5870 మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలన్నారు. లేదంటే రైతులు బయట అమ్ముకుని క్వింటాల్ కు రూ. 1000 చొప్పున, ఎకరానికి పది వేల రూపాయలు నష్టపోతారని అన్నారు. రాష్ట్రంలో 11 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పండితే, సగం కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభం కాలేదని తెలిపారు. సంచులు లేవని, టోకెన్లు ఆపేశారని చెబుతున్నారన్నారు. మద్దతు ధర రూ. 2400 ఉంటే రూ. 16001700 కే అమ్ముకుని రైతులు మోసపోతున్నారని తెలిపారు. జొన్నల కొనుగోలుపై ప్రభుత్వం ఇంతవరకు నిర్ణయమే తీసుకోలేదని అన్నారు.

ఆరుగాలం కష్టపడ్డ రైతులు పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటకకు వెళ్లి సగం ధరకే జొన్నలు అమ్ముకునే దుస్థితి వచ్చిందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. వడ్లు కూడా రోడ్ల మీదనే ఉన్నాయన్నారు. ఎన్నికల ముందు రైతు డిక్లరేషన్ లో ప్రతి పంటకు బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్.. ఇప్పుడు బోనస్ ఎగ్గొట్టి ఆ మాటను బోగస్ చేసిందని విమర్శించారు. మక్కలు, కందులు, శనగలు, జొన్నలకు బోనస్ ఇవ్వడం లేదని అన్నారు. కనీసం సన్న వడ్లకైనా ఈ యాసంగిలో బోనస్ ఇస్తారా లేదా స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గత యాసంగి బోనస్ వెంటనే విడుదల చేయాలన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ, కేరళ టూర్లు ఆపి రైతుల కష్టాల మీద రివ్యూ చేయాలని డిమాండ్ చేశారు.

భూములు, కాంట్రాక్టులు, కమిషన్ల మీద రివ్యూలు చేస్తారు తప్ప గరీబ్ రైతుల కోసం మీకు సమయం దొరకదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కొనుగోళ్లు ఆగిపోయాయన్న కనీస సమాచారం మీ ఇంటెలిజెన్స్ మీకు చెప్పడం లేదా అని నిలదీశారు. రోజుకు కేవలం 10 గంటల కరెంటే ఇస్తున్నారని ఇక్కడ మల్లేషం అనే రైతు చెబుతున్నాడని తెలిపారు. . పొద్దున ఎనిమిదింటికి కరెంటు వస్తోందని రైతులు వాపోతున్నారని పేర్కొన్నారు. కరెంటు ఇవ్వరు, రైతుబంధు వేయరు, బోనస్ ఇవ్వరు, పండిన పంటను మద్దతు ధరకు కొనరు.. మీ ప్రభుత్వం రైతుల కోసమా? లేక కాంట్రాక్టర్లు, దళారుల కోసమా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి జొన్నలు, సన్ ఫ్లవర్, వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు. కోటా పేరుతో ఆగిపోయిన శనగల కొనుగోలును వెంటనే తిరిగి మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు.

# నోయిడాలో కార్లకు నిప్పు రాళ్లదాడితో దద్దరిల్లిన వీధులు!

**- కట్టలు తెంచుకున్న కార్మికుల కోపం**
**- 3 రోజులుగా ప్రైవేట్ కంపెనీల ఉద్యోగుల నిరసన**
**- పోలీసులపై ఉద్యోగుల రాళ్లదాడి**

**నోయిడా, సిటీ టైమ్స్**

తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ గత మూడు రోజులుగా నిరసన తెలుపుతున్న ప్రైవేట్ కంపెనీల ఉద్యోగుల ఆగ్రహం సోమవారం ఒక్కసారిగా కట్టలు తెంచుకుంది. నోయిడాలోని ఫేజ్ 2 ప్రాంతంలో గత మూడు రోజులుగా శాంతియుతంగా సాగుతున్న ప్రైవేట్ కంపెనీ ఉద్యోగుల ఆందోళన సోమవారం ఒక్కసారిగా హింసాత్మకంగా మారాయి. వేతనాల పెంపుతో పాటు పలు డిమాండ్ల కోసం ఉద్యోగులు చేపట్టిన నిరసన ఉగ్రరూపం దాల్చడంతో నోయిడా వీధులు ఒక్కసారిగా రణభూమిని తలపించాయి. నోయిడా ఫేజ్ 2 పరిధిలోని సెక్షన్ 84 ప్రాంతంలో నిరసనకారులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చిన హింసకు దిగారు.

**పోలీసులపై రాళ్లదాడి.. వాహనాలకు నిప్పు**

వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది ఉద్యోగులు ఉదయాన్నే రహదారులను దిగ్బంధించారు. పోలీసులు వారిని చెదరగొట్టేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి విషమించింది. ఆగ్రహించిన నిరసనకారులు ఒక్కసారిగా పోలీసు వాహనాలపై రాళ్లతో దాడి చేశారు. ఇదే సమయంలో సెక్టర్ 84లో రెండు వాహనాలకు నిప్పు కూడా పెట్టారు. దీంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగతో, భీతావహ వాతావరణంతో నిండిపోయింది.

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమ వేతనాలు పెంచడం లేదని, కనీస సౌకర్యాలు లేని పరిస్థితుల్లో పని చేయాల్సి వస్తోందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వస్తున్న జీతం తమకు ఏమాత్రం సరిపోవడం లేదని, అందుకే రోడ్లపైకి రావాల్సి వచ్చిందని వారు కన్నీళ్లు పెట్టుకున్నారు. నిజానికి ఈ ఉద్రిక్తతలకు ఒక రోజు ముందే జిల్లా యంత్రాంగం, పోలీసు అధికారులు ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఎటువంటి స్పష్టత రాకపోవడంతో ఉద్యోగులు శాంతించలేదు. సోమవారం ఉదయం ఒక్కసారిగా ఆందోళన ఉగ్రరూపం దాల్చింది.

**భారీగా మోహరించిన పోలీసు బలగాలు**

పరిస్థితి అదుపు తప్పుతుండటంతో అధికారులు అదనపు పోలీసు బలగాలను రంగంలోకి దించారు. లాఠీఛార్జ్ చేసి నిరసనకారులను చెదరగొట్టారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో 144 సెక్షన్ తరహా ఆంక్షలు అమలవుతున్నాయి. హింసకు పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# నిబంధనలు పాటిస్తేనే రోడ్డు భద్రత: సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేశ్







**- హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరి... అతివేగం, మద్యం డ్రైవింగ్‌పై కఠిన హెచ్చరిక**

**సైబరాబాద్, ఏప్రిల్ 13 (సిటీటైమ్స్):**

రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు సైబరాబాద్ పోలీసులు గచ్చిబౌలిలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీ డాక్టర్ ఎం. రమేశ్ కార్యక్రమంలో పాల్గొని వాహనదారులు, పాదచారులతో నేరుగా మాట్లాడారు.

ప్రతి పౌరుడు క్షేమంగా ఇంటికి చేరుకోవడమే లక్ష్యమని సీపీ స్పష్టం చేశారు. ప్రమాదాలు తగ్గాలంటే నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అంబులెన్సులు అవసరం లేని రోడ్డు పరిస్థితులు రావాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

హెల్మెట్ కేవలం నిబంధన కాదని, అది ప్రాణ రక్షణ కవచమని చెప్పారు. ద్విచక్ర వాహనదారులతో పాటు వెనుక కూర్చునే వారు, 4 సంవత్సరాల పైబడిన పిల్లలు కూడా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ స్ట్రాప్ బిగించకపోతే ప్రమాద సమయంలో ఉపయోగం ఉండదని హెచ్చరించారు. కార్లలో ప్రయాణించే వారందరూ సీటుబెల్ట్ ధరించడం వల్ల ప్రమాద తీవ్రత తగ్గుతుందని వివరించారు.

డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు చేసుకుంటే ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. పరిసరాలను గమనించి ప్రమాదాలను ముందే అంచనా వేయాలన్నారు. రాత్రివేళల్లో జాగ్రత్తగా ప్రయాణించాలని, చిన్న రోడ్ల నుంచి ప్రధాన రహదారుల్లోకి వచ్చే సమయంలో ఇరువైపులా చూసి వెళ్లాలని సూచించారు. పాదచారులు, వృద్ధులు, చిన్నపిల్లల పట్ల వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొంటూ అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాదచారులు జంక్షన్ల వద్ద జాగ్రత్తగా రోడ్డు దాటాలని సూచించారు. వేగ పరిమితులు పాటించడం, వాహనాల మధ్య సురక్షిత దూరం ఉంచడం తప్పనిసరి అన్నారు.

మద్యం, మాదకద్రవ్యాల ప్రభావంలో వాహనం నడపడం ప్రమాదకరమని, అలసటగా ఉన్నప్పుడు ప్రయాణించవద్దని సూచించారు. సుదీర్ఘ ప్రయాణాల్లో రెండు గంటలకు ఒకసారి విరామం తీసుకోవాలని చెప్పారు. భారీ వాహనాలు ఎడమ వైపున ప్రయాణించాలని, ఆకస్మికంగా ఓవర్‌టేక్ చేయకూడదని హెచ్చరించారు.

రోడ్డుపై క్రమశిక్షణ పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని సీపీ పేర్కొన్నారు. కోపం, అసహనం డ్రైవింగ్‌పై ప్రభావం చూపుతాయని, ఇతరులతో మర్యాదగా మెలగాలని సూచించారు. అనవసరంగా హారన్ మోగించవద్దని, వాహనాల మధ్య సురక్షిత దూరం పాటించాలని కోరారు.

ఏప్రిల్ 13 నుంచి 18 వరకు ఈ అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ 1 డీసీపీ రంజన్ రతన్ కుమార్, అదనపు డీసీపీ హనుమంతరావు, మాధాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, గచ్చిబౌలి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సురేష్, రాయదుర్గం ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ హనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చాలా ప్రమాదకర దిశలో డీలిమిటేషన్

**హైదరాబాద్, సిటీ టైమ్స్**



మహిళలకు రాజకీయ హక్కులు మొట్టమొదట కల్పించిందే కాంగ్రెస్ పార్టీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదట ఓటు హక్కు, తర్వాత రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించిందని చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీలిమిటేషన్‌పై ముఖ్యమంత్రి మాట్లాడారు. 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని ఎన్డీయే చూస్తోందన్నారు. కానీ, 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నది కాంగ్రెస్ డిమాండ్ అని చెప్పారు. ఈ రెండింటినీ కలపడం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడంలో కుట్ర ఉందని ఆక్షేపించారు. 33శాతం మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతిస్తుందన్నారు. ఈ రిజర్వేషన్లను ఆర్నెల్లలోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

"డీలిమిటేషన్ ప్రక్రియ చాలా ప్రమాదకర దిశలో వెళ్తోంది. చిన్న రాష్ట్రాలు, దక్షిణాదికి అన్యాయం జరిగేలా మోదీ కుట్ర చేస్తున్నారు. కుటుంబ నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు సమర్థంగా అమలు చేశాయి. ఉత్తరాదిలో అది సరిగ్గా అమలు కాకపోవడం వల్లే జనాభా విపరీతంగా పెరిగింది. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు వద్దని దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా చెప్పాయి. దక్షిణాది రాష్ట్రాల వ్యతిరేకత వల్ల మోదీ కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. ప్రతి రాష్ట్రంలో 50శాతం సీట్లు పెంచుతామని చెబుతున్నారు. ఇలా చేస్తే.. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో సీట్లు బాగా పెరగనున్నాయి. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య లోక్‌సభ సీట్లలో అంతరం భారీగా పెరుగుతుంది.

సీట్ల పెంపు తర్వాత దక్షిణాదిలో 195 లోక్‌సభ స్థానాలు అవుతాయి. ఉత్తరాదిలో సీట్లు 620కి పెరుగుతాయి. ఉత్తర, దక్షిణాది మధ్య ప్రస్తుతం ఉన్న 210 సీట్ల అంతరం 412కి పెరుగుతుంది. ఎన్డీయే ప్రభుత్వంలో దక్షిణాది రాష్ట్రాలకు ఏమాత్రం ప్రాధాన్యం దక్కడం లేదు. కేంద్రంలోని కీలక శాఖలు ఏవీ దక్షిణాది రాష్ట్రాలకు ఇవ్వడం లేదు. సీట్లు పెంచాలనుకుంటే అఖిలపక్షాన్ని పిలిచి మాట్లాడాలి. ఏ ప్రాతిపదికన 50 శాతం సీట్లు పెంచుతారు? సీట్లు 50 శాతం పెంచాలని మోదీకి ఏ దేవుడు చెప్పాడు? 50శాతం సీట్లు పెంచితే ఉత్తరాది, దక్షిణాది మధ్య తీవ్ర అంతరం ఏర్పడుతుంది. దక్షిణాదిపై చూపుతున్న వివక్షతో దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్షను మరింత పెంచేలా భాజపా వ్యవహరిస్తోంది.

మహిళా బిల్లును అడ్డుపెట్టుకొని డీలిమిటేషన్ చేయొద్దు. ప్రస్తుత సీట్ల ప్రకారమే, చట్టాల ప్రకారమే మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి. దక్షిణాది రాష్ట్రాల పరిస్థితి.. పన్నులు కట్టడం, దిల్లీకి వెళ్లి సలాం కొట్టడం అన్నట్లుగా ఉంది. దీనికి మేం వ్యతిరేకం. దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఫైనాన్షియల్ కేపిటల్స్. ఉత్తరాది రాష్ట్రాలు పొలిటికల్ కేపిటల్స్. పొలిటికల్ కేపిటల్స్ ఎప్పుడూ ఫైనాన్షియల్ కేపిటల్‌స్‌ని తక్కువగా చూస్తాయి. దక్షిణాది రాష్ట్రాలు ద్వితీయ శ్రేణి పౌరులుగా మిగిలిపోతాయి.

హైబ్రిడ్ ప్రాతిపదికన సీట్లు పెంచాలనేది మా డిమాండ్. కొత్తగా పెంచే సీట్లలో 50 శాతానికి జీడీపీని ప్రాతిపదికగా తీసుకోవాలి. కొత్తగా పెంచే సీట్లలో 136 సీట్లు జీడీపీ వృద్ధి ఆధారంగా పెంచాలి. మరో 136 సీట్లను జనాభా ప్రాతిపదికగా పెంచాలి. దేశానికి ఆదాయం ఇస్తున్న రాష్ట్రాలను గౌరవించాలి. చిన్న రాష్ట్రాలకు కూడా న్యాయం జరిగేలా గతంలో సీట్ల కేటాయింపు జరిగింది'' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

దేశమంతా హాట్ టాపిక్ గా మారిన అంశం ఏదైనా ఉందంటే అంది డీలిమిటేషన్ వ్యవహారం. ఈ విషయంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లు పైన పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రం హడావుడి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనను రెండింటిని ఒకటిగా చూపించి ప్రతిపక్షాలు సహకరించడం లేదని ప్రచారం చేస్తున్నారు. ఈ రెండు అంశాలు ఒకదానికి ఒకటి సంబంధం లేనివని సీఎం రేవంత్ తెలిపారు.

రెండింటిని విడదీసి వేరు వేరుగా చర్చించి అమలు పైన విధివిధానాలపైన ఒక సూచన చేస్తున్నాను.. రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.. అప్పటికి ప్రపంచంలోని చాలా దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేదు.. పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ.. దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా, లోక్ సభ స్పీకర్ గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లు గా చాలా రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ అవకాశం కల్పించిందన్నారు.

మహిళల నాయకత్వంలో పనిచేసిన పార్టీ కాంగ్రెస్. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తీసుకువచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభ లో ఆమోదించారు. బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదు.. ఇంత కాలం మోడీ ఈ బిల్లును పట్టించుకోలేదు.

2023 లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇచ్చింది.. 2026 తర్వాత జనాభా లెక్కల తర్వాత గెజిట్ ఆధారంగా మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 543 లోక్ సభ సభ్యుల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తే 181 మహిళలు ఎన్నిక అయ్యేందుకు అవకాశం ఉండేది.. చట్టాన్ని లోక్ సభలో ఆమోదించినప్పుడే అమలు చేయకుండా పిట్టింగ్ పెట్టి మహిళలకు రిజర్వేషన్లు దూరం చేసింది. 2026 జనభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారు.. 2026 జనాభా లెక్కల ప్రకారం నిబంధనను సవరించుకుంటే 2029 లోక్ సభతో పాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలు చేయొచ్చు.. మహిళా రిజర్వేషన్లు, పునర్విభజన ను కలపడంతో రాజకీయ కుట్ర ఉంది. 2026 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్ల బిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు కట్టుబడి ఉంటామని తెలిపారు. మహిళల రాజకీయ సాధికారితకు కాంగ్రెస్ మొదటి నుంచి కట్టుబడి ఉంది.. నియోజకవర్గాల పునర్విభజన ను ప్రధాని మోడీ రాజకీయ పావుగా ప్రమాదకరంగా వాడుకుంటున్నాడు..

గతంలో నియోజకవర్గాల పునర్విభజన మూడు సార్లు జరిగింది.. 1967 లో 520 సీట్లకు పెంచారు,1976 లో 542 సీట్లకు పెంచారు.. తర్వాత సిక్కిం నుంచి ఒక సీటు పెరిగి 543 కి పెరిగింది.. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పకడ్బందీగా అమలు చేయడం వల్ల జనాభా తగ్గింది.. ఉత్తరాధిలో కుటుంబ నియంత్రణ అమలు కాకపోవడంతో జనాభా విపరీతంగా పెరిగింది.. ఇందిరాగాంధీ ఈ విషయాన్ని గమనించి లోక్ సభ సీట్ల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన చేయాలని నిర్ణయం తీసుకున్నారు.. 25 ఏళ్ల వరకు సీట్ల పెంపును ఇందిరాగాంధీ నిషేధించారు.. జనాభా ప్రాతిపదికన సీట్ల పునర్విభజన జరగొద్దనే సీట్లను నియంత్రించారు.. 2001 లో వాజ్ పేయి పునర్విభజన పైన చట్ట సవరణ చేశారు. దాని వల్ల 2009 లో తెలంగాణకు 17 ఎంపీ సీట్లు , ఆంధ్రాకు 25 ఎంపీ సీట్లు వచ్చాయి. తెలంగాణ కు 119 అసెంబ్లీ సీట్లు , ఏపీకి 175 శాసనసభ సీట్లు పెరిగాయి.. 2026 వరకు చట్టపరంగా సీట్ల పెంపు పైన నిషేధం విధించారు..

జనాభా ప్రాతిపదికన సీట్ల పునర్విభజన కు ఒప్పుకోమని దక్షణాది రాష్ట్రాలు నిరసన తెలపడంతో పాటు ప్రధానికి లేఖ రాశాయి.. మేం ఒప్పుకోమని చెప్పడంతోనే దామాషా ప్రకారం అని చెపుతున్నారు.. యాభై శాతం సీట్లు పెంచుతామని అంటున్నారు.. 20 సీట్లు ఉన్న కేరళ కు, 80 సీట్లు ఉన్న యూపీకి ఉన్న అంతరం ప్రస్తుతం 60 సీట్లు మాత్రమే.. కాని యాభై శాతం పెంచితే 90 సీట్లకు గ్యాప్ పెరుగుతుంది.. అంతరం బాగా పెరుగుతుంది..

తెలంగాణకు , యూపీ కి 94 సీట్ల అంతరం పెరుగుతుంది.. దక్షిణాదిలో 130 సీట్లు ఉన్నాయి.. యాభై శాతం పెరిగితే 195 అవుతాయి.. 413 సీట్లు ఉత్తరాదిలో ఉన్నాయి, పెంచితే 621 సీట్లు అవుతాయి.. దక్షిణాది, ఉత్తరాది మధ్య అంతరం 412 నుంచి 620 సీట్లకు పెరుగుతుంది.. బీజేపీ హయాంలో దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రంలో కీలకమైన శాఖలను ఇవ్వలేదు.. రాష్ట్రపతి నుంచి కీలకమైన ఏ పదవి ని దక్షిణాది రాష్ట్రాలకు ఇవ్వలేదు.. బలహీనుడు, బలవంతులు మధ్య చర్చలు జరగవు.. సమాన స్థాయి ఉన్న వారి మధ్య చర్చలు ఉంటాయి. రాజకీయంగా ద్వితీయ శ్రేణి రాష్ట్రాలను మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.. చిన్న రాష్ట్రాలకు కూడా సమస్య ఉండబోతుంది.. ఢిల్లీ, పంజాబ్ వంటి రాష్ట్రాలు రాజకీయ మనుగడ కోల్పోతాయి.. దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు తీరని విఘాతం.. ఏ ప్రాతిపదక న సీట్లు పెంచాలో మొదట చర్చించాలి.. యాభై శాతం పెంచాలని మోదీకి ఏ దేవుడు చెప్పారు..?

రాజకీయ అవసరాల కోసం యాభై శాతం సీట్లు అంటున్నారు.. దేశ మనుగడకు మంచి కాదు.. ఇది రాజకీయ పార్టీలకు సంబంధించినది కాదు.. ప్రజలకు సంబంధించింది.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు, నక్సలైట్ లాంటి సమస్యలు వివక్ష వల్ల నే వచ్చాయి.. వివక్ష ను ఇంకా పెంచడానికి బీజేపీ ప్రయత్నం చేస్తోంది.. మహిళ బిల్లు ముసుగులో అడ్డు పడుతున్నారు.. తక్షణమే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలి.. ప్రస్తుతం ఉన్నలోక్ సభ, అసెంబ్లీ స్థానాల్లో మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి.. దక్షిణాది రాష్ట్రాలు ఆర్థిక రాజధానులు.. ఉత్తరాధి రాష్ట్రాలు రాజకీయ రాజధానులు.. పన్నులు కట్టడం, సలామ్ చేయడానికి మేం వ్యతిరేకం..

సీట్ల పునర్విభజన పైన హైబ్రీడ్ మోడల్ ను నేను ప్రపోజ్ చేస్తున్నాను.. పెంచాలనుకుంటున్న 272 సీట్లలో 136 సీట్లు ప్రొరేటా ప్రకారం.. 136 సీట్లు జీఎస్ డీపీ ప్రకారం సీట్ల పునర్విభజన చేయాలి.. స్థూల ఉత్పత్తిలో అత్యధికంగా భాగస్వామ్యం చేస్తున్న రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలి.. ఈశాన్య రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనాభా ప్రాతిపాదికన సీట్లు లేవు.. 100 శాతం జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు జరగలేదు.. ప్రాతినిధ్యం కోసమే ఈశాన్య రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎంపీ సీట్లు ఇచ్చారు.. దేశానికి దక్షిణ భారతదేశం దేశానికి ఆదాయాన్ని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం..

సిటీటైమ్స్

www.citytimesnews.com

epaper.citytimesdaily.com



## నటుడు ఆర్య సంచలన వ్యాఖ్యలు



తమిళ్‌తో పాటు తెలుగులోనూ హీరోగా, విలన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు ఆర్య తాజాగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. త్వరలో విడుదల కానున్న తన కొత్త చిత్రం 'మిస్టర్ ఎక్స్' ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా ప్రారంభమయ్యాయి. తన కెరీర్ ప్రారంభంలో చేసిన నేనే దేవుడ్ని సినిమా షూటింగ్ సందర్భంగా ఎదురైన అనుభవాలను ఆర్య గుర్తు చేసుకున్నారు. ఈ సినిమా కోసం వారణాసి (కాశీ)లో కొంతకాలం షూటింగ్ జరిపామని, అక్కడ నిజమైన సాధువులతో పాటు నకిలీ వ్యక్తులు కూడా ఉన్నారని తెలిపారు. ఆర్య మాట్లాడుతూ.. కాశీలో ఉన్న సాధువుల్లో చాలా మంది నిజాయితీ గలవాళ్లే. కానీ కొంతమంది మాత్రం సాధువుల వేషంలో క్రిమినల్స్‌గా ఉంటారు. వాళ్లకు ఎలాంటి గుర్తింపు పత్రాలు ఉండవు. పేరు అడిగినా 'స్వామి' అని మాత్రమే చెబుతారు. కొంతకాలం అక్కడ దాక్కొని తర్వాత వెళ్లిపోతారు" అని చెప్పారు అంతేకాకుండా కుంభమేళా సందర్భంగా కూడా ఇలాంటి సంఘటనలు జరిగే అవకాశముందని ఆర్య వెల్లడించారు. "మేము కుంభమేళా షూటింగ్‌కు వెళ్లినప్పుడు పోలీసులు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొంతమంది సాధువుల వేషంలో ఆయుధాలు కూడా కలిగి ఉంటారని చెప్పారు అని ఆయన పేర్కొన్నారు.

## పెళ్లి తర్వాత సెట్లోకి జంటగా తొలిసారి...



'రణబాలి' చిత్రంతో జంటగా ప్రేక్షకుల్ని అలరించనున్నారు విజయ్ దేవరకొండ - రష్మిక. వీళ్లిద్దరూ కలిసి నటిస్తున్న ఈ సినిమాని రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా కోసం విజయ్ - రష్మిక తిరిగి సెట్‌లోకి అడుగు పెట్టారు. ఈ ఇద్దరూ వైవాహిక బంధంలోకి అడుగు పెట్టాక కలిసి సెట్‌లోకి రావడం ఇదే తొలిసారి కావడంతో చిత్ర బృందం వారికి స్వాగతం పలికి.. కేక్ కట్ చేయించింది. 1854 - 1978 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని ముస్తాబు చేస్తున్నారు. విజయ్ దీంట్లో టైటిల్ పాత్ర పోషిస్తుండగా.. ఆయన భార్య జయమ్మ పాత్రలో రష్మిక నటిస్తోంది. ఈ సినిమా సెప్టెంబరు 11న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి సంగీతం: అజయ్ - అతుల్, ఛాయాగ్రహణం: నీరవ్ షా.


## అందుకే సింగిల్‌గా ఉన్నా: రామ్ పోతినేని



టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్స్‌లో రామ్ పోతినేని ఒకరు. ఆయన సింగిల్ స్టేటస్‌పై తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. సింగిల్‌గా ఉండడం తనకు ఇష్టమని అన్నారు. "నేను చిన్నప్పటి నుంచి ఒంటరిగా ఉండటానికే అలవాటు పడ్డాను. ఖాళీ సమయాన్ని కూడా ఆస్వాదిస్తాను. స్నేహితులతో, ఇతర వ్యక్తులతో గడపడం ఇష్టమే అయినా.. నాకోసం నేను సమయాన్ని కేటాయించుకోవడంలో ఆనందం ఉంటుంది. ఆ ఏకాంతం నాకు ఎంతో ప్రశాంతతను ఇస్తుంది. ఎవరైనా నా జీవితంలోకి వస్తే వారితో సమయం గడపడానికి నేను సిద్ధమే. ఒకవేళ ఎవరూ రాకపోయినా ఒంటరిగా అయినా మరింత సంతోషంగా ఉంటాను. ఇది నా వ్యక్తిత్వం మాత్రమే, కావాలని తీసుకున్న నిర్ణయం కాదు" అని రామ్ తెలిపారు. సినిమా రంగంలో ఎప్పుడూ వందలాది మందితో ఉండడం తప్పదని.. అయితే అంతమంది మధ్య కూడా తనకంటూ ఒక ప్రత్యేక ప్రపంచాన్ని నిర్మించుకున్నానని రామ్ తెలిపారు. ముఖ్యంగా లాక్‌డౌన్ సమయంలో ఏడాదిన్నర పాటు ఒంటరిగా ఉన్నానని ఆయన గుర్తు చేసుకున్నారు.

## ఒక్క ఫొటో.. ట్రోల్స్‌కు చెక్ పెట్టిన ఎన్టీఆర్

ఇండస్ట్రీలో పాత్ర కోసం ఎంతైనా కష్టపడే నటుల్లో ఎన్టీఆర్ ముందువరుసలో ఉంటారు. ప్రస్తుతం ఈ యంగ్ టైగర్ ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన ఇన్‌స్టా వేదికగా పంచుకున్న ఫొటో వైరల్‌గా మారింది. జిమ్‌లో కండలు తిరిగిన ఫొటో షేర్ చేసిన తారక్.. "ఇది కష్టపడి నిర్మించుకున్నది.. కొన్నది కాదు" అని క్యాప్షన్ పెట్టారు. దీంతో ఈ సినిమా కోసం ఆయన ఎంత కష్టపడుతున్నారో తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ఫొటోను ఫ్యాన్స్ షేర్ చేస్తున్నారు. ఇటీవల ఎన్టీఆర్ లుక్‌పై ట్రోల్స్ వచ్చిన సంగతి తెలిసిందే. అలాగే ప్రశాంత్ నీల్ సినిమాలో ఆయన లుక్ విషయంలో గందరగోళం నెలకొందని.. షూటింగ్ వాయిదా వేశారని టాక్ వినిపించింది. దీనిపై నిర్మాణ సంస్థ కూడా క్లారిటీ ఇచ్చింది. అలాంటిదేం లేదని షూటింగ్ సజావుగా సాగుతోందని పేర్కొంది. తాజాగా తారక్ కూడా ఈ జిమ్ ఫొటో పోస్ట్ చేసి ట్రోల్స్‌కు చెక్ పెట్టారు. 'దేవర' తర్వాత ఎన్టీఆర్... 'సలార్' తర్వాత ప్రశాంత్ నీల్ చేస్తోన్న చిత్రమిది. 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉంది. ఎన్టీఆర్ సరసన ఇందులో రుక్మిణీ వసంత్ నటిస్తున్నారు. సీనియర్ నటుడు అనిల్ కపూర్ కీలకపాత్రలో కనిపించనున్నారు.



## గోపీచంద్ 'భరతవర్ష' గ్లింప్స్ విడుదల




యాక్షన్ హీరో గోపీచంద్ మరో భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. వరుస ఫ్లాప్స్ తర్వాత సాలిడ్ హిట్ కోసం ఎదురుచూస్తున్న ఆయన ఈసారి పూర్తిగా భిన్నమైన కథతో 'భరతవర్ష' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో కొత్త సినిమాను ప్రకటించారు. టైటిల్ గ్లింప్స్ విడుదలయ్యాక సినిమా పై ఒక్కసారిగా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. తాజాగా విడుదలైన గ్లింప్స్ వీడియోలో గోపీచంద్ యోధుడిగా కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. శత్రువులను ధైర్యంగా ఎదుర్కొంటూ యుద్ధరంగంలో విరుచుకుపడే సన్నివేశాలు గూస్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, యాక్షన్ ఎలిమెంట్స్ అన్నీ కలిసి సినిమా గ్రాండ్‌గా ఉండబోతుందనే సంకేతాలు ఇస్తున్నాయి. 'భరతవర్ష' అనే టైటిల్‌కు కూడా ప్రత్యేకమైన అర్థం ఉంది. పురాణాల ప్రకారం భరతవర్షం అంటే హిమాలయాల నుంచి సముద్రం వరకు విస్తరించిన అఖండ భారతదేశాన్ని సూచిస్తుంది. చక్రవర్తి భరతుడి పేరుమీదుగా ఈ పేరు వచ్చినట్లు చరిత్ర చెబుతుంది. ఈ నేపథ్యంలో సినిమా దేశభక్తి, చరిత్ర, మైథాలజీ అంశాలను మేళవించి రూపొందుతున్నట్టు తెలుస్తోంది. ఇండిపెండెన్స్‌కు ముందు జరిగే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. కథలో మైథాలజీ టచ్ కూడా ఉండే అవకాశం ఉందని సమాచారం. ఈ కలయికతో సినిమా మరింత ఆసక్తికరంగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.



## ప్రముఖ మ్యాగజైన్ కవర్ పేజీపై రామ్ చరణ్




అగ్రకథానాయకుడు రామ్ చరణ్ ప్రముఖ మ్యాగజైన్ 'ఎస్క్వైర్ ఇండియా' కవర్ పేజీపై మెరిశారు. ప్రస్తుతం 'పెద్ది' సినిమాతో బిజీగా ఉన్న చరణ్ ఫొటోను 'ఎస్క్వైర్ ఇండియా' ఏప్రిల్ ఎడిషన్‌పై ముద్రించింది. ఈ ఫొటో షూట్‌ను దుబాయ్‌లో నిర్వహించారు. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా.. చరణ్ అభిమానులు దీన్ని షేర్ చేస్తూ ఫుల్ ఇంటర్వ్యూ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ మ్యాగజైన్ కవర్ పేజీపై మెరిసిన తొలి హీరోగా గతంలో ఎన్టీఆర్ నిలవగా.. రెండో హీరోగా చరణ్ రికార్డు సృష్టించారు. ప్రస్తుతం రామ్ చరణ్ 'పెద్ది' సినిమాతో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. తాజాగా ఈ సినిమాపై నటుడు సాయికుమార్ అప్‌డేట్ ఇచ్చారు. ఓ పాట షూటింగ్ జరుగుతోందని, రామ్ చరణ్ అదరగొడుతున్నారని చెప్పారు . తాను కూడా సినిమా కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. దీంతో పెద్దిలో సాయి కుమార్ కూడా నటిస్తున్నట్లు ఖరారైంది. శరవేగంగా చిత్రీకరణ జరుగుతోన్న ఈ సినిమా ఏప్రిల్ 30న విడుదల కానుంది . ఇప్పటికే విడుదలైన పాటలు కోట్ల వ్యూస్‌తో ట్రెండ్ క్రియేట్ చేశాయి.

Printed, Published and Owned by **B.PRAMOD KUMAR**, B258, Phase1, Vanasthalipuram, Hyderabad 70. Printed at Garuda Printers, Plot No.91, Sri Ramnagar Colony, Kharmanghat, Hyderabad500035, Telangana. Published at H.No. B258, Phase1, Vanasthalipuram, Hyderabad500070, Telangana. Editor : **N.Ramakrishna Reddy**, email: citytimestd@gmail.com, **RNI: APTEL/2001/5896**